ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సందర్భంలో జీవశాస్త్రానికి సంబంధించిన పదాల అధ్యయనం

(A Study of vocabulary pertaining to Life Sciences in the Context of English-Telugu Machine Translation

పరిశోధన

గుంటి రేవతి

పర్యవేక్షణ

ఆచార్య పరిమి రామనరసింహం

తెలుగులో పి.హెచ్.డి. పట్టం కొరకు తెలుగుశాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం

ఆగష్టు 2010

Iṃglīṣu - Telugu Yantrānuvāda Sandarbhaṃlō Jīvaśāstrāniki Sambandhiñcina Padāla Adhyayanaṃ

(A Study of vocabulary pertaining to Chemistry in the Context of English-Telugu Machine Translation)

Researcher

GUNTI REVATHI

Research Supervisor

Prof. PARIMI RAMANARASIMHAM

A Thesis submitted in partial fulfilment of the requirements for the award of the degree of DOCTOR OF PHYLOSOPHY IN TELUGU

DEPARTMENT OF TELUGU

UNIVERSITY OF HYDERABAD

AUGUST 2010

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad - 500046

Date:

CERTIFICATE

This is to certify that I GUNTI REVATHI, have carried out this research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinance of the University of Hyderabad. My topic of the Ph.D. Programme is

Iṃglīṣu - Telugu Yantrānuvāda Sandarbhaṃlō Jīvaśāstrāniki Sambandhiñcina Padāla Adhyayanaṃ

(A Study of vocabulary pertaining to Life Sciences in the Context of English-Telugu Machine Translation)

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the awarded of any research degree of any University or institution.

Gunti Revathi
Regn.No. 05HTPH10

Prof. Parimi Ramanarasimham
Research Supervisor

Head
Department of Telugu

Dean
School of humanities
University of Hyderabad

కృతజ్ఞతాంజలి

అక్షరాలా అక్షర ప్రపంచంలో సంచరిస్తూ అందరికీ విజ్ఞానాన్ని, విద్యను అందిస్తున్న గురువర్యులందరికీ, పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించి తప్పొప్పులను పరిశీలించి సరైన మార్గంలో నడిపించిన మార్గదర్శకులు ఆచార్య పరిమి రామనరసింహం గారికి, ఆప్యాయంగా పలకరించే లీలామేడమ్ గారికి, తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య నడుపల్లి శ్రీరామరాజుగారికి, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి, ఆచార్య శరత్ జ్యోత్స్నారాణిగారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, ఆచార్య జి. అరుణ కుమారిగారికి, డా. రామకృష్ణశాస్త్రిగారికి, డా. పిల్లలమర్రి రాములు గారికి, డా. దార్ల వెంకటేశ్వర రావు గారికి, డా. పమ్మిపవన్ కుమార్ గారికి, డా. విజయలక్ష్మి గారికి, డా. భుజంగరెడ్డిగారికి, డా. అద్దంకి శ్రీనివాస్ గారికి...

బాల్యం నుండి నాలో తెలుగు పై ఆసక్తి కలిగించేలా విద్యాబుద్ధులు నేర్పించి తన కలను నిజం చేసే అవకాశం నాకు కల్పించిన నా తొలిగురువు నాన్న బాలకృష్ణ పండితులు గారికి, అడుగడుగునా ప్రోత్సహించిన అమ్మ లక్ష్మిదేవి గారికి, అనుక్షణం నా లక్ష్యాన్ని గుర్తుచేసి, సహకారాన్ని అందించి, తాను కష్టపడ్డా నాకు ధైర్యం చేప్పి అండగా నిలిచిన భర్త అరుణ్ కుమార్ గారికి, అమ్మలా ఆదరించి నన్ను ప్రోత్సహించిన అత్తమ్మ ఉషాదేవి గారికి, నిరంతరం తమ సహాయాన్ని నాకు అందించే అక్క రేణుశ్రీ, బావ రజనీకాంత్, అన్న గౌతమ్ కుమార్, వదిన నందిని, తమ్ముడు తులసీరాం, ఆడపడుచు హరిత, అన్నయ్య సంజయ్‌లకు, అభిమానించే పద్మావతమ్మ, పరమేశ్వరమ్మలకు, చిన్నారులు నిహాల్, సర్వోత్తమ్ రాయులకు, ఇంకా కుటుంబ సభ్యులందరికీ...

పరిశోధనలో సహాయం చేసిన మిత్రులు శిరీషా వెంకటరామయ్య, శోభ లకు, తెలుగు శాఖ కార్యాలయ సిబ్బంది విష్ణువర్ధన్ గారికి, శ్రీధర్ గారికి, కిషన్ గారికి, పరమేశ్వర్ గారికి.

హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు తెలియజేసుకుంటూ...

గుంటి రేవతి.

ముందుమాట

ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సందర్భంలో జీవశాస్త్రానికి సంబంధించిన పదాల అధ్యయనం.

(A study of vocabulary pertaining to Life - science in the context of English - Telugu Machine Translation.)

ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద (కంప్యూటర్) సందర్భంలో జీవశాస్త్రానికి (వృక్షశాస్త్రానికి; జంతుశాస్త్రానికి) సంబంధించిన ఆంగ్ల పదాలను తెలుగులోకి అనువదించేటప్పుడు ఎదురయ్యే సమస్యల (విషయాల) గురించి అధ్యయనం చేయటం ఈ పరిశోధన లక్ష్యం.

ఇది వైజ్ఞానిక యుగం. నేడు అన్ని రంగాలలోను వైజ్ఞానిక అభివృద్ధిని చూడవచ్చు. అయినప్పటికీ మరింత అభివృద్ధి సాధించడానికి అన్ని రంగాలలోను జరుగుతున్న వైజ్ఞానికాభివృద్ధిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి. వివిధ దేశాలలో వివిధ భాషలలో వెలువడుతున్న శాస్త్రవిషయాలను ప్రతివ్యక్తి చదివి అర్థం చేసుకోవడం కష్టం. కనుక ప్రపంచ భాషలలో వస్తున్న శాస్త్రవిషయాలను ఎప్పటికప్పుడు అన్ని దేశాలకు వ్యాపింపజేసే సాధనం అనువాదం. కాబట్టి దేశాభివృద్ధికి శాస్త్ర గ్రంథాలను అనువదించటం ఎంతో అవసరం.

మానవ సమాజం యొక్క అవసరాలను, అనుభవాలను భాష ప్రతిబింబిస్తుంది. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు ఎన్నో మార్పులు వస్తున్నాయి. కాలానుగుణంగా అన్ని రంగాలలోనూ బయటి (విదేశ) సమాజాల నమూనాలో మన సమాజం అభివృద్ధి చెందేటప్పుడు భాషలో కొరత ఉండటం మనకు కనిపిస్తుంది. ఈ కొరతను తీర్చుకోవడానికి గాను, వేరేభాషల నుండి ఆయా గ్రంథాలను అనువదించుకోవాల్సి ఉంటుంది. ఈ విధమైన అనువాదంలో ఎన్నో సమస్యలు

ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించుకుని అనువాద ప్రక్రియ జరిగితే, విద్యారంగాన్ని మరింతగా మనం అభివృద్ధిపరచుకోవచ్చు.

విద్యారంగంలో ఉపయోగపడటానికి ఎన్నో శాస్త్రగ్రంథాలను ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువదించుకోవలసినవసరం ఎంతో ఉంది. కాబట్టి ఈ శాస్త్రగ్రంథాల అనువాద ప్రక్రియ సులభం చేసుకోవడానికి యంత్రానువాద ప్రక్రియను ఉపయోగించుకోవచ్చు. అంతేకాకుండా మానవ అనువాదం కంటే యంత్రానువాదం చాలా వేగంగా జరుగుతుంది. అయితే యంత్రానువాదప్రక్రియకు కావలసిన సామగ్రి (టూల్స్ - ద్విభాషా నిఘంటువు, విభక్తుల నిఘంటువు, కాలభావబోధక ప్రత్యయ నిఘంటువు ... మొదలైనవి) యంత్రానికి (కంప్యూటర్ కు) అందించవలసి ఉంటుంది.

ఈ యంత్రానువాద విధానంలో భాగంగానే ఈపరిశోధనకు నేపథ్యంగా జీవశాస్త్రానికి (వృక్షశాస్త్రానికి, జంతుశాస్త్రానికి) సంబంధించిన 11,004 పదాలను యంత్రానువాదానికి ఉపయోగపడేవిధంగా ద్విభాషానిఘంటువుగా ఈ సిద్ధాంత గ్రంథంలో ఇవ్వడం జరిగింది. కాబట్టి శాస్త్రగ్రంథాల యంత్రానువాదాలకు కావలసిన ద్విభాషానిఘంటువుని నిర్మించే దశలో ఉపయోగపడటానికి ప్రస్తుతం జీవశాస్త్రాన్ని (వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం) ఎంపిక చేసుకోవడం జరిగింది.

ఈ పరిశోధనకు జీవశాస్త్రానికి సంబంధించిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అనే రెండు విభాగాల పారిభాషిక పదకోశాలను తీసుకోవడం జరిగింది. తెలుగు అకాడమీ వారి పారిభాషిక పదకోశం వృక్షశాస్త్రం తెలుగు అకాడమీ వారి పారిభాషిక పదకోశం జంతుశాస్త్రం అనే పదకోశాల నుండి సామగ్రి (Data) తీసుకోవడం జరిగింది. ఇందులో మొత్తం 11,004 పదాలు మరియు పదబంధాలున్నాయి. ఇవన్నీ పరిశోధన నిమిత్తం గ్రహించబడ్డాయి. వీటిని పదం-పదబంధం-వాక్యం అనే ఈమూడు స్థాయిలలో యంత్రానువాద సందర్భంలో అధ్యయనం చేయడం జరిగింది.ఈ అధ్యయన ఫలితాలు రెండు, మూడు, నాలుగు, ఐదులలో ప్రదర్శించబడ్డాయి.

పరిశోధన ప్రణాళిక

1. విజ్ఞాన శాస్త్రగ్రంథాలను యంత్రం (కంప్యూటర్) ద్వారా అనువాదం చేసేటపుడు వచ్చే సమస్యలను అధ్యయనం చేయడంలో భాగంగా ఈ పరిశోధన చేయబడింది.

2. పరిశోధన సామాగ్రి నిమిత్తం గ్రహించిన పదకోశాలలోని సాంకేతిక పదాలుకానివి (Non technical words), ఆంగ్లపదాన్ని యధాతథంగా తీసుకున్నవి, నిష్పన్న రూపాలు (Derivational forms), సాంకేతిక పదాలు(Technical words), వృక్ష, జంతు శాస్త్రాలు రెండు విభాగాలలోనూ సమానంగా వాడిన పదాలు అని ఐదు వర్గాలుగా విభజించుకుని పరిశోధన చేయడం జరిగింది.

3. పదాల పరంగా ఎదురయ్యే సమస్యలను ఐదు రకాలుగా గుర్తించి వాటిని చర్చించి యంత్రానువాదంలో ఎలా సూత్రీకరించి చెప్పవలసి ఉంటుందో చర్చించడం జరిగింది.

4. పదబంధాల పరంగా ఎదురయ్యే సమస్యలను ఆరు రకాలుగా గుర్తించి వాటి గూర్చి చర్చించడం జరిగింది.

5. అధ్యయన సామగ్రిలో గ్రహించిన పారిభాషిక పదాలను వాక్యాలలో ప్రయోగించి వాక్యాల పరంగా ఎదురయ్యే సమస్యల గూర్చి చర్చించాను.

6. పదం - పదబంధం - వాక్యం అనే స్థాయిలలో సమస్యలను గుర్తించి వాటిని యంత్రానువాదం (కంప్యూటర్) ఏవిధంగా సూత్రీకరించి చెప్పాలో చర్చించబడింది.

7. ఈ పరిశోధన వలన విజ్ఞాన శాస్త్రగ్రంథాలను యంత్రానువాదం చేసేవారికి ద్వి భాషానిఘంటువులను, పరికరాలను(టూల్స్ ను) అందించడం జరిగింది.

సిద్ధాంత గ్రంథంలో వాడిన సంక్షిప్త రూపాలు

(Abbreviations used in the thesis)

N	Noun
V	Verb
Adj	Adjective
Adv	Adverb
g	google
Wi	Wikipedia
En	Encyclopedia
Wi&En	Wikipedia & Encyclopedia
Ans.com	Answers.com
Fut.com	Futerederm.com
Web.de	Web. definition
wiki.Ans	Wiki.Answers
B.stu	Botany student
B. L	Botany Leachular
It.t.1st year.p	Intermediate text 1st year page
de.t.1st year.p	degree text 1st year page
Prefix	

విషయ సూచిక

కృతజ్ఞతలు	I
ముందుమాట	II
సిద్ధాంతగ్రంథంలో వాడిన సంక్షిప్తరూపాలు	V
1. పరిచయం	**1-20**
1.1. అధ్యయనాంశం	**1**
1.1.1. అధ్యయన లక్ష్యం	1
1.1. 2. అధ్యయనాంశం - ఎంపిక	2
1.2. అధ్యయన పరిధి - సామగ్రి	**3**
1.3. భాష - భాషాశాస్త్రం	**4**
1.4. జీవశాస్త్రం - పదాల అధ్యయనం	**4**
1.4.1. జీవశాస్త్రం - పదవివరణ	5
1.4.2. వృక్షశాస్త్రం - పదవివరణ	5
1.4.3. జంతుశాస్త్రం - పదవివరణ	6
1.4.4. సాంకేతిక పదం(Thechnical word)	6
1.5. అనువాదం	**8**
1.5.1. అనువాద చరిత్ర	9-10
1.5.2. అనువాద నిర్వచనాలు	10
1.5.3. అనువాదం- ఆవశ్యకత	11
1.5.4. శాస్త్రానువాదం- ఆవశ్యకత	11
1.6. యంత్రానువాదం(కంప్యూటర్) పరిచయం - వికాసం.	**12**
1.6.1. యంత్రానువాదం - వికాసం	13
1.6.2. యంత్రానువాద విధానాలు	13

1.6.3. యంత్రానువాదం - శాస్త్రపరంగా 14

1.7. యంత్రానువాదం - జరిగే విధానం 14

1.7.1. పదాంశ విశ్లేషిణి (Morphological Analyzer) 14

1.7.2. స్థానిక పద కూర్పరి(Local word Grouper) 15

1.7.3. సరిపోల్చు స్థలం (రేఖాసూచిక) (Mapping block) 16

1.7.4. స్థానిక పద విభాజకి (local word splitter) 16

1.7.5. పదాంశ స్థిరీకరణ (Morph synthesizer) 16

1.7.6. పద పరిణామ చిత్రాలు (Paradigms) 16

1.7.7. స్వీయ్రెచ్చికాలు (Default choices) 17

1.7.8. నూత్న శోధక నియమాలు (Heuristic rules) 17

1.7.8. ఫలిత వాక్యాలు 17

1.8. యంత్రానువాదంలో ఎదురయ్యే సమస్యలు 17

1.8.1. అనేకార్థక శబ్దాలు - అనేకార్థకత (Palysemy) 17

1.8.2. పదాల ఇంపర్సనేషన్ 18

1.8.3. అపూర్ణత్వము (Incompleteness) 18

1.8.4. వ్యాకరణ లోపాలు 18

1.8.5. యంత్రానువాదం - కావాల్సిన శబ్దకోశవనరులు 19

1.9. అధ్యయన ప్రయోజనం 20

2. పారిభాషిక పదాల అనువాదం ः సమీక్ష 21-41

2.1. పదకోశం - సామగ్రి 21

2.1.1. సాంకేతిక పదాలు కానివి 21

2.1.2. ఇంగ్లీషు పదాన్ని యధాతథంగా తీసుకున్నవి 22

2.1.2.1. బహువచనాల విషయంలో 23

2.1.2.2. పదబంధాల విషయంలో 24

2.1.2.3. క్రియల విషయంలో 25

2.1.3. నిష్పన్న రూపాలు 25

2.1.4. సాంకేతిక పదాలు 32

2.1.5. వృక్ష, జంతు శాస్త్రాలు రెండిటిలోనూ సమానంగా ఉన్న పారిభాషిక పదాలు. 33

2.1.5.1. రెండు శాస్త్రాలలో సమానంగా వాడిన ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం వేర్వేరుగా ఉండటం. 33

2.1.5.2. ఆంగ్ల పదాన్ని తెలుగులో యథాతథంగా వాడినప్పుడు వర్ణక్రమం (Spelling) లో మార్పులు ఉండటం. 34

2.1.5.3. వృక్ష, జంతు శాస్త్రాలలోని ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమానార్థకం కూడా ఏకరూపాన్నే కల్గిఉండటం. 36

2.2. సమానార్థకం వర్ణనాత్మకమై సుదీర్ఘంగా ఉండటం 37

2.3. అనుచితం అనదగినవీ, అదనం అనదగినవీ అయిన పదాలు 38

2.4. ఒకే పదాన్ని నియతంగా వాడకపోవడం 39

2.5. సమీక్ష 41

3. పారిభాషికపదాల అనువాదంలో సమస్యలు (యంత్రానువాదపరంగా) 42-67

3.1. పదం - వివరణ 42

3.2. పదాల సమస్యలు (విషయాలు) 42

3.2.1. ఆంగ్లంలోఒక అర్థానికి (భావనకు) తెలుగులో పలురూపాలు వాడటం 43

3.2.2. ఆంగ్లంలోని పలు అర్థాలు (భావనలు) గల ఏకరూపానికి

తెలుగులో పలురూపాలు వాడటం 59

3.2.3. భాషాభాగం మారినప్పుడుతెలుగురూపంలో జరిగే మార్పులు 60

3.2.4. ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమాన రూపం పదబంధంగా వచ్చేవి 63

3.2.5. ఆంగ్లంలో "-isation/ation' అనే ప్రత్యయాలు చేరిన నిష్పన్న రూపాలకు తెలుగులో '-ఈ కరణం' చేరిన రూపాలు 65

4. పదబంధాలు అయిన పారిభాషిక రూపాల అనువాదంలో సమస్యలు (యంత్రానువాదపరంగా) 68-107

4.1. పదబంధ సమస్యలు (విషయాలు) 68

4.1.1. ఆంగ్లంలో ఒక అర్థానికి(భావనకు) తెలుగులో పలురూపాలు వాడటం 68

4.1.2. ఆంగ్లంలోని పలు అర్థాలు (భావనలు) గల ఏకరూపానికి తెలుగులో పలురూపాలు వాడటం 89

4.1.3. భాషాభాగం మారినప్పుడు తెలుగురూపంలో జరిగే మార్పులు 92

4.1.4. ఆంగ్ల పదబంధానికి తెలుగు సమానరూపం ఏకపదంగా వచ్చేవి 93

4.1.5. ఆంగ్లంలో '-isation/ation' అనే ప్రత్యయాలు చేరిననిష్పన్న రూపాలకు తెలుగులో '-ఈ కరణం' చేరిన రూపాలు 95

4.1.6. ఆంగ్లరూపానికి తెలుగురూపం మిశ్రమభాషా రూపంగా (సగం ఆంగ్లం - సగం తెలుగు) వచ్చేవి 96

5. వాక్య స్థాయి సమస్యలు (యంత్రానువాదపరంగా) 108-116

5.1. నామవాచకాలతో ఎదురయ్యే సమస్యలు **108**

5.1.1. లింగపరమైన సమస్యలు 109

5.1.2. వచనపరమైన సమస్యలు 110

5.2. విశేషణాలతో ఎదురయ్యే సమస్యలు **112**

5.2.1. విశేషణం + నామం 112

5.2.2. విశేషణం + సమాసం 113

5.3. క్రియలతో ఎదురయ్యే సమస్యలు 115

6. ముగింపు **117-119**

అనుబంధం-1 : రెండు శాస్త్రాలలో(వృక్ష, జంతుశాస్త్రాలు) సమానంగా వాడిన ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం వేర్వేరుగా ఉన్నపదాలు. 120

అనుబంధం-2 : ఆంగ్ల పదాన్ని తెలుగులో యథాతథంగా వాడినప్పుడు వర్ణక్రమం (Spelling) లో మార్పులు ఉన్న పదాలు. 132

అనుబంధం-3 : వృక్ష, జంతు శాస్త్రాలలోని ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమానార్థకం కూడా ఏకరూపాన్నే కల్గిఉన్న పదాలు. **133**

అనుబంధం- 4 : పారిభాషిక పదకోశం వృక్షశాస్త్రంలో ఇంగ్లీషు పదాన్ని తెలుగులో యథాతథంగా ఇచ్చిన పదాలు. (677 రూపాలు) 141

అనుబంధం- 5 : పారిభాషిక పదకోశం జంతుశాస్త్రంలో ఇంగ్లీషు పదాన్ని

తెలుగులో యథాతథంగా ఇచ్చిన పదాలు. (1,957 రూపాలు) **149**

ఉపయుక్త గ్రంథసూచిక **172-176**

1. పరిచయం

1.1. అధ్యయనాంశం

ఇంగ్లీషు - తెలుగు యంత్రానువాద సందర్భంలో జీవశాస్త్రానికి సంబంధించిన పదాల అధ్యయనం.

(A study of vocabulary pertaining to Life - Science in the context of English - Telugu Machine Translation.)

1.1.1. అధ్యయన లక్ష్యం

ఒక భాషా వ్యాకరణంలో నామక్రియావ్యయాదులు ఆ భాషను అనుసరించి నిర్వచింబడతాయి. తెలుగు భాషలో వాక్యనిర్మాణం ఆంగ్ల భాషలో వాక్యనిర్మాణం వేరువేరుగా ఉంటుంది.

ఉదా

He will come - అతడు వస్తాడు

She will come - ఆమె వస్తుంది

ఆంగ్లంలో ఒక పదాన్ని తెలుగులోకి అనువదించేటప్పుడు ఆ పదాన్ని తెలుగులో వేర్వేరు సందర్భాలలో వేర్వేరు భావనలతోటి చెప్పుకోవటం మనం గమనిస్తాం.

ఉదా

Leaf - ఆకు; పత్రం

అనే సమానార్థక పదాలు వృక్షశాస్త్రానికి సంబంధించిన భావనతో తెలుగులో ఉన్నప్పటికీ, తెలుగులో 'పత్రం' అనే పదాన్ని వేరే భావనల తోటి కూడా వ్యవహరిస్తాం.

ఉదా

కరపత్రాలు - చేతిరాతల తోటి రాసిన పేపర్లు

పత్రాలు - ఆస్థికి సంబంధించిన పట్టాలు

ఇసిపిట్టాకులు - Playing cords

మొదలైన భావనలతోటి వాడటాన్ని మనం గమనించవచ్చు. పై పదాలను వాడే

సందర్భంలో 'Leaf' అనే వృక్షశాస్త్ర భావనతో తెలుగులో వాడరు.

ప్రస్తుత పరిశోధన లక్ష్యం. ఆంగ్లంలోని జీవశాస్త్రానికి (వృక్షశాస్త్రానికి, జంతుశాస్త్రానికి) సంబంధించిన పదాలను గ్రహించి వాటిని తెలుగులోకి కంప్యూటర్ ద్వారా అనువదించేటప్పుడు అనగా యంత్రానువాద సందర్భంలో ఎదురయ్యే సమస్య (విషయాల) లను అధ్యయనం చేయటం.

ఉదా

Bud - మొగ్గ, కిసలయం, శాకీయకోరకం, ప్రరోహం

1. Many **buds** are covered by a gummy substance which gives protection. (W)

జిగురు పదార్థంతో కప్పబడి ఉండటంచేత చాలా 'మొగ్గలు' రక్షించబడతాయి.

2. In botany a **bud** is an undeveloped or embryonic shoot and normally occurs in the axil of a leaf or at the tip of the stem. (W)

సాధారణంగా వృక్షశాస్త్రంలో 'కిసలయం' అనగా అభివృద్ధి చెందని లేదా పిండ సంబంధ అక్షం. ఇది పత్రగ్రీవంలో లేదా కాండాగ్రంలో ఉంటుంది.

3. Yeast bud one cell becomes two cells.(W)

ఒక Yeast 'ప్రరోహ'కణం రెండు కణాలుగా ఏర్పడుతుంది.

ఈ వాక్యాలలో Bud కు మొగ్గ, కిసలయం, శాకీయకోరకం, ప్రరోహం అనే నాలుగు సమానార్థకాలున్నాయి. ఏ సందర్భంలో ఏది వాడాలి అనేది సమస్య. ఇలాంటి తేడాలను గుర్తిస్తూ ఈ పరిశోధన సాగుతుంది.

1.1.2. అధ్యయన ఎంపిక

ఇది వైజ్ఞానిక యుగం. నేడు అన్ని రంగాలలోను వైజ్ఞానిక అభివృద్ధిని చూడవచ్చు. అయినప్పటికీ మరింత అభివృద్ధి సాధించడానికి అన్ని రంగాలలోను జరుగుతున్న వైజ్ఞానికాభివృద్ధిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి. వివిధ దేశాలలో వివిధ భాషలలో వెలువడుతున్న శాస్త్రవిషయాలను ప్రతివ్యక్తి చదివి అర్థం చేసుకోవడం కష్టం. కనుక ప్రపంచ భాషలలో వస్తున్న శాస్త్రవిషయాలను ఎప్పటికప్పుడు అన్ని దేశాలకు వ్యాపింపజేసే సాధనం అనువాదం. కాబట్టి దేశాభివృద్ధికి శాస్త్ర గ్రంథాలను అనువదించటం ఎంతో అవసరం.

మానవ సమాజం యొక్క అవసరాలను, అనుభవాలను భాష ప్రతిబింబిస్తుంది. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు ఎన్నో మార్పులు వస్తున్నాయి. కాలానుగుణంగా అన్ని రంగాలలోనూ బయటి (విదేశ) సమాజాల నమూనాలో మన సమాజం అభివృద్ధి చెందేటప్పుడు భాషలో కొరత ఉండటం మనకు కనిపిస్తుంది. ఈ కొరతను తీర్చుకోవడానికి గాను, వేరేభాషల నుండి ఆయా గ్రంథాలను అనువదించుకోవాల్సి ఉంటుంది. ఈ విధమైన అనువాదంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించుకుని అనువాద ప్రక్రియ జరిగితే, విద్యారంగాన్ని మరింతగా మనం అభివృద్ధిపరచుకోవచ్చు.

విద్యారంగంలో ఉపయోగపడటానికి ఎన్నో శాస్త్రగ్రంథాలను ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువదించుకోవలసినవసరం ఎంతో ఉంది. కాబట్టి ఈ శాస్త్రగ్రంథాల అనువాద ప్రక్రియ సులభం చేసుకోవడానికి యంత్రానువాద ప్రక్రియను ఉపయోగించుకోవచ్చు. అంతేకాకుండా మానవ అనువాదం కంటే యంత్రానువాదం చాలా వేగంగా జరుగుతుంది. అయితే యంత్రానువాదప్రక్రియకు కావలసిన సామగ్రి (టూల్స్ - ద్విభాషా నిఘంటువు, విభక్తుల నిఘంటువు, కాలభావబోధక ప్రత్యయ నిఘంటువు ... మొదలైనవి) యంత్రానికి (కంప్యూటర్ కు) అందించవలసి ఉంటుంది.

ఈ యంత్రానువాద విధానంలో భాగంగానే ఈపరిశోధనకు నేపథ్యంగా జీవశాస్త్రానికి (వృక్షశాస్త్రానికి, జంతుశాస్త్రానికి) సంబంధించిన 11,004 పదాలను యంత్రానువాదానికి ఉపయోగపడేవిధంగా ద్విభాషానిఘంటువుగా ఈ సిద్ధాంత గ్రంథంలో ఇవ్వడం జరిగింది. కాబట్టి శాస్త్రగ్రంథాల యంత్రానువాదాలకు కావలసిన ద్విభాషానిఘంటువుని నిర్మించే దశలో ఉపయోగపడటానికి ప్రస్తుతం జీవశాస్త్రాన్ని (వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం) ఎంపిక చేసుకోవడం జరిగింది.

1.2. అధ్యయన పరిధి - సామగ్రి

ఈ పరిశోధనకు జీవశాస్త్రానికి సంబంధించిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అనే రెండు విభాగాల పారిభాషిక పదకోశాలను తీసుకోవడం జరిగింది. తెలుగు అకాడమీ వారి పారిభాషిక పదకోశం వృక్షశాస్త్రం తెలుగు అకాడమీ వారి పారిభాషిక పదకోశం జంతుశాస్త్రం అనే పదకోశాల నుండి సామగ్రి (Data) తీసుకోవడం జరిగింది. ఇందులో మొత్తం 11,004 పదాలు మరియు పదబంధాలున్నాయి. ఇవన్నీ పరిశోధన నిమిత్తం గ్రహించబడ్డాయి. వీటిని పదం-పదబంధం-వాక్యం అనే ఈమూడు

స్థాయిలలో యంత్రానువాద సందర్భంలో అధ్యయనం చేయడం జరిగింది.

1.3. భాష- భాషాశాస్త్రం

భౌతిక ప్రపంచంలోని వస్తువులను, తదాధారంగా మానవ మేధస్సులో జరిగే ప్రతిక్రియా రూపమైన కొన్ని రకాల భాషా విశేషాలను ప్రత్యేకించి గానీ, సామూహికంగా గానీ మనం కొన్ని సంజ్ఞలతో వ్యవహరిస్తాం. ఈ సందర్భంలో రామనరసింహంగారి మాటలలో "భాష మానవ సమాజంలోని సభ్యుల అభిప్రాయ నివేదన కొరకు ఏర్పడిన సాధనం. ఇది కొన్ని వాక్సంకేతాలతో ఏర్పడుతుంది. అభిప్రాయ నివేదనే దాని పరమ లక్ష్యం. ఇక్కడ 'అభిప్రాయం', 'నివేదన' అనటం వల్ల అభిప్రాయాల నివేదన మాత్రమే భాష అనుకునే అవకాశం ఉంది. కాని 'అభిప్రాయాలూ', 'నివేదనా' కలిసి భాష అవుతాయనీ, భాష అభిప్రాయం - నివేదన అన్న రెండు ముఖాలతో ప్రవర్తిల్లుతుందనీ గ్రహించాలి. భాషాశాస్త్ర వేత్తలు భాషకు ఇచ్చిన నిర్వచనాలలో ఈ క్రింది నిర్వచనం ఇక్కడ గ్రహించదగినది.

"Language is a system of arbitrary vocal symbols by means of which a social group cooperates." (Block & Trager 1972: 5)

"ఒక మానవ సమాజం కలిసి మెలగటానికి ఉపయోగించుకొనే నిర్వాజ వాక్సంకేతాల ప్రక్రియ భాష.'

"కలిసి మెలగడానికి కావలసినది భావాలను, అభిప్రాయాలను, అవసరాలను ఒకరికొకరు తెలుపుకోవటం. అంటే అభిప్రాయ నివేదన (communication). అభిప్రాయం 'అర్థం'(భావం) కాగా నివేదన- ఈ వ్యాపారం వాగ్రూపంలో ఉంటుంది. కనుక - 'శబ్దం' అవుతుంది. ఫలితార్థం భాష శబ్దార్థాల సమాహారం. కనుక భాషా విశ్లేషణలో శబ్దార్థాల విశ్లేషణ జరుగుతుంది. అటువంటి శబ్దార్థాల విశ్లేషణతో భాషాతత్త్వాన్ని అవిష్కరించే అధ్యయన శాఖ భాషాశాస్త్రం. భాషను గురించిన సర్వవిషయాలనూ హేతుబద్ధంగా నిరూపించటం భాషాశాస్త్రం పని." (రామనరసింహం, పరిమి 1996: 2)

1.4. జీవశాస్త్రం - పదాల అధ్యయనం

జీవ పదార్థానికి సంబంధించిన అధ్యయనం జీవశాస్త్రం. జీవుల పుట్టుక లక్షణాలు, వర్గీకరణ, జీవకోటి లో జాతులు, పర్యావరణ చట్రం లో వాటి మనుగడ ఇలా

ఎన్నో కోణాల నుండి జీవశాస్త్రాన్ని అధ్యయనం చేయవచ్చు. కాబట్టి జీవశాస్త్రం యొక్క పరిధి చాలా విస్తృతమైనది. వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, వైద్యశాస్త్రం ఇంకా అనేక రకాలుగా పరిగణించవచ్చు. ఈ పరిశోధన సిద్ధాంత గ్రంథంలో వృక్షశాస్త్రానికి, జంతుశాస్త్రానికి సంబంధించిన పదాలను మాత్రమే తీసుకోవడం జరిగింది.

1.4.1.జీవశాస్త్రం - పదవివరణ

1."The Sciences concerned with the study of living organisms, including biology, botany, zoology, microbiology, physiology, bichemistry and related subjects"

(The New Oxford Dictionary of English.)

2. "Any of the sciences concerned with the structure and behaviour of living organisms such as Biology, Botany or Zoology".

(Collins,Cobuild.1988. Essential English Dictionary.)

3. "The sciences concerned with the study of living organisms, including Biology, Botany and Zoology".

(Compact Oxford Dictionary)

1.4.2. వృక్ష శాస్త్రం - పదవివరణ.

1."A division of biology which treats of the plant kingdom, dealing with the forms, structure tissues, functions and classifications of plants, their distribution over the face of the globe, and their condition at various gelogical epochs, the plant life of a particular region a botanical study".

(New webster's Dictionary of the English Language.)

2. "The Scientific study of the Physiology, Structure, Genetics, Ecology distribution, classfication and economic importance of plant".

(The New Oxford Dictionary of English.)

3. "The Scientific study of plants and their strcture

compare Biology, Zoology".

(Oxford Advanced learner's dictionary of current English.)

1.4.3. జంతుశాస్త్రం - పదవివరణ

1. "That science which treats of the natural history of animals or their structure, Physiology classification, habits and distribution a treatise about Zoology, animal life of a specific area".

(New Webster's Dictionary of the English Language.)

2. "The Scientific study of the behaviour, structure, Physiology, classifaction and distribution of animals".

(Oxford Advanced learner's dictionary of current English.)

ఈ పరిశోధనలో జీవశాస్త్రానికి(వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం) సంబంధించిన 11,004 సాంకేతికపదాలు గ్రహించబడ్డాయి. వీటిని అధ్యయన పరిధి - సామగ్రిలో వివరించిన విధంగా తీసుకోవడం జరిగింది. ఈ పదాలకు ఇంగ్లీషు వాక్యప్రయోగాలు చేసి తెలుగు అనువాదం చేయడం జరిగింది. (ఒక్కొక్క పదానికి ఒక్కొక్క వాక్యం చొప్పున) ఈ అనువాదంలో వచ్చే సమస్యలను మాత్రమే వివరించడమైది.

1.4.4.సాంకేతిక పదం (Technical word)

సాంకేతిక పదానికి గల అర్థాన్ని వివిధ నిఘంటువులలో కింది విధంగా పేర్కొన్నారు.

1. Technical - సాంకేతిక; పారిభాషిమైన; విశిష్టకళా సంబంధ పదం

Technology - శిల్పవిద్య; శిల్పాది విద్యలను గూర్చిన శాస్త్రం/గ్రంథం.

(*English - Telugu Dictionary Technical & Science (in two parts)*)

2. Technical - ఒక ప్రత్యేక విద్య/శాస్త్రం; చేతిపని మొదలుగొను వాటికి సంబంధించిన లేదా వాటిలోని సాంకేతికమైన; పారిభాషిమైన Technical terms - పారిభాషిక పదాలు (ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు)

3. సాంకేతికము - సంకేతికము వలన ఏర్పడినది(శబ్దార్థచంద్రిక)

4. Technical - పారిభాషిమైన; సాంకేతికమైన

Technical term - పారిభాషిక శబ్దము

(బ్రౌణ్య ఇంగ్లీషు - తెలుగునిఘంటువు)

5. సాంకేతికము - by a symbolical, conventional, indicatory expressed by signs or tokens,consisting of signs.

తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు (పి.శంకరనారాయణ)

6. సాంకేతికం - సంకేతం వలన కలిగిన ; పారిభాషికమైన రాసులకు మారుగా వాడే గుర్తులకు సంబంధించిన ; రసాయన ద్రవ్యాలను సూచించేగుర్తుకు సంబంధించిన; సంకేతంఉన్న; యంత్ర సంబంధమైన (తెలుగు - తెలుగు నిఘంటువు, 2001)

7. Technical - సాంకేతిక; పారిభాషిక

Technical terms - సాంకేతిక - పారిభాషిక పదజాలం/పదాలు

(ఆధునిక వ్యవహార కోశం)

8. Technology - సాంకేతిక విజ్ఞానం. అన్ని రకాల ఉత్పాదక సాంకేతిక పద్ధతుల అధ్యయనం (శాస్త్ర నామనిఘంటువు)

9. A word that has a specific meaning with in a specific field expertise. (*En.Wiktionary.org*)

10. which is not normally used to pass message is defined as technical word.

Technical terminology is the specialized vocabulary of a field. These terms have specific definitions with in the field, which is not necessarily the same as their meaning in common use. 'Jargon' is similar, but more informal in definition and use, while legal terms of art or words of art have meanings that are strictly defined by law. (wikipedia-technical terminology)

Technical

1. Language is used by people who specialize in a particular subject area. (*Oxford Adavanced Learner's Dictionary.)*

2. Technical means involving details about machines, processes, and materials that are used, especially in industry, transport, and communi-cations. (*Essential English Dictionary*.)

3. You also use technical to describe the practical skills and methods a person uses to do an activity such as an art, a craft or a sport. (*Essential English Dictionary.)*

4. Technical language involves using special words, or using ordinary

words in a special way, in order to describe the details of a subject or activity. (E*ssential English Dictionary.)*

5. A word with a specialized meaning in one or more content fields, disciplines, or professions also technical term. (*web - deffination*)

Technology

1. "The practical application of the arts and sciences in industry and commerce." (Hutchinson 20th Century *encyclopedia*.)

2. Technology is the activity or study of using scientific knowledge for practical purposes in industry, farming, medicine, or business.(*Essential English Dictionary.*)

3. Technology is a particular area of activity that requires scientific methods and knowledge. (*Essential English Dictionary*.)

4. The use of technology in a specific or precise way vocational education, often known as "technical education". (*Question& Answers. com)*

1.5. అనువాదం

అనువాదం అంటే ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం క్లుప్తంగా వివరిస్తే ఒక భాషలో ఎవరో చెప్పిన లేదా రాసిన విషయాన్ని మరొక భాషలో చెప్పడం లేదా రాయడం. అనువాదాన్ని తర్జుమా అని భాషాంతరీకరణం అని అంటారు. ఇంగ్లీషులో Translation అని అంటారు.

ఇంగ్లీషులో రాతలో అనువాదం చేసే వ్యక్తిని Translator అని, నోటి మాటలను నోటితోనే అనువాదం చేసే వ్యక్తిని interpreter అని అంటారు. తెలుగులో ఈ రకమైన భేదం లేదు. చేతిరాతలో అనువాదం చేసినా నోటితో (మౌకికంగా) అనువాదం చేసినా అనువాదకుడు అనే అంటారు. వేరే భాషల నుండి తెలుగులోకి అనువదించటాన్ని తెలుగు చేయటం, ఆంధ్రీకరణం అని అంటారు. ఆంగ్లంలోకి అనువదించటాన్ని ఆంగ్లీకరణం అంటారు.

1.5.1. అనువాద చరిత్ర

ఒక భాష నుండి మరొక భాషలోనికి అనువాదం చేస్తున్నప్పుడు ఏ భాష నుండి అయితే అనువాదం చేస్తామో దానిని మూలభాష (source language) అనీ, ఏ భాషలోనికి అనువాదం చేస్తామో దానిని లక్ష్యభాష (target language) అనీ అంటారు. అనువాదం అంటే మూలభాషలో ఉన్న విషయాన్ని లక్ష్యభాషలోకి మార్చడం. ఒక భాషలో ఉన్నదాన్ని మరొక భాషలోకి మార్చి రాసే పద్ధతుల గురించి యస్. యస్. నళిని గారు కింది విధంగా పేర్కొన్నారు.

1. ఎటువంటి మార్పులు లేకుండా ఉన్నది ఉన్నట్లుగా ఏ పదానికాపదం మార్చిరాయడం.
2. ఉద్దేశ్యమూ, అర్థమూ ఏమాత్రం దెబ్బతినకుండా గ్రహించి, ఏభాషలోకైతే అనువదిస్తున్నామో, ఆభాషాసంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని వాటికి అనుగుణంగా అనువదించడం. (నళిని, యస్. యస్. 2009 ః ---)

"ఎటైనీ డోలెట్ (Etinne Dolet, 1509 -46) అనువాద సిద్ధాంతాలను ఏర్పరిచిన మొదటిరచయిత. అనువాదనియమాలకు రూపురేఖలను కల్పించాడు. అందులో అనువాదకునికి ఉండాల్సిన లక్షణాలను పేర్కొన్నాడు. "ఈ లక్షణాలను సూనన్ బాస్ నట్ మెక్ గ్యూరి తన ట్రాన్స్లేషన్ స్టడీస్ అనే గ్రంథంలో పేర్కొన్నాడు.

1. అనువాదకుడు మూలరచయిత ఆలోచనాలను, భావాలను క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలి.
2. మూల లక్ష్య భాషాలలో సమాన పాండిత్యాన్ని కలిగి ఉండాలి.
3. పదపదానువాదం చేయకూడదు.
4. సామాన్య వ్యవహారంలోని పదాలను గ్రహించాలి.
5. సమాన స్వరం (tone) అనువాదంలో తీసుకురావడానికి తగిన విధంగా పదజాలాన్ని ఎన్నుకోవాలి". " (రాజేశ్వరి, టి. 2000 ః 46)

అయితే మూలభాషలో ఉన్న భావాన్ని ఖచ్చితంగా, స్పష్టంగా లక్ష్యభాష లో చెప్పాలంటే కొన్ని సమస్యలు ఎదురవుతాయి. ఒక భాషలోని పదాలన్నింటికీ ఖచ్చితమైన, సమానమైన, అర్థం గల పదాలు మరొక భాషలో ఉండవు. కొన్ని పదాలకు ఉండవచ్చును గానీ అన్ని పదాలకూ ఏ భాషలోనూ ఉండవు.

ఉదా ః- అమ్మాయి అందంగా ఉంది.

బొమ్మలాగుంది.

అంటే తెలుగు లో మెచ్చుకోవటం, ప్రశంసించండం అవుతుంది. ఈ వాక్యాల్ని ఇంగ్లీషులోకి అనువదిస్తే She is beautiful,But beautiful like a statue అని గాని like a doll అని గానీ అంటారు.

ఆమె అందంగా ఉంది. కానీ doll అని అనడంలో 'జీవకళ లేదనే నింద' స్ఫురిస్తుంది. ఇలాంటి సమస్యలను అనువాదకుడు ఎదుర్కొనవలసి ఉంటుంది.

1.5.2. అనువాద నిర్వచనాలు

పలువురు పండితులు అనువాదం గురించిన అభిప్రాయాలను కింద విధంగా పేర్కొన్నారు.

1. "Translation, the art of rendering work of one language into another.

   ఒక భాషలో విషయాన్ని మరోభాషలో చెప్పే కళ అనువాదం.

2. Translation is a skill and an art as well as a science.

   అనువాదం నైపుణ్యం, కళమాత్రమే కాదు; శాస్త్రం కూడానూ" Theodore savory అనువాదాలను స్థూలంగా నాలుగు విభాగాలుగా విభజించి వివరించారు.

a. నిర్దుష్టఅనువాదం (Perfect Translation)

కేవలం సమాచారాన్ని మాత్రమే అందించగలవు. భాష సరళంగాను సూటిగాను ఉంటుంది. వార్తలు, ప్రకటనలు, సమాచారం ఇందులోకి వస్తాయి.

b. సముచిత అనువాదం(Adequate Translation)

సామాన్య పాఠకుడికి ఉపకరించే జనాదరణ అనువాదాలన్నీ యథాతదంగాను, వాస్తవంగానూ ఉండకపోవచ్చు.

ఉదా - టాల్‌స్టాయ్ రచన

c. మిశ్ర అనువాదం

ఈ విభాగం అత్యంత ముఖ్యమైంది. సాహిత్య అనువాద రచనలన్ని వీటి కిందకు వస్తాయి. పద్యం నుంచి పద్యం; పద్యం నుంచి వచనం; వచనం నుంచి వచనానికి అనువదింపబడిన రచనలు ఇందులో చేరతాయి.

d. శాస్త్ర సాంకేతిక అనువాదాలు

వైజ్ఞానిక, సాంకేతిక అనువాదాలన్నీ ఈ కోవలోకి చేరుతాయి. ఈ విభాగానికి చెందిన అనువాదంలో విషయం (matter) ప్రధానం కాని విధానం (manner) ప్రధానం కాదు.

అనువాద రంగంలో జరిగే కృషి ఒక వైపు తులనాత్మక సాహిత్య వివేచన

కలిగిస్తుంది. మరోవైపు భాషా వికాసానికి దోహదం చేస్తుంది.' (రాజేశ్వరి, టి. 2000 : 79-82)

1.5.3. అనువాద ఆవశ్యకత

మానవుల పరస్పర అవగాహనకు భావ వినిమయానికి అనువాదం తప్పనిసరి. అంతర్జాతీయంగా అన్ని రంగాలలోను మానవుని మేధస్సు అభివృద్ధి చెందడానికి అనువాదం ముఖ్యమైన ఉపకరణం. భిన్న భాషల మధ్య భాషావరోధాలను తొలగించే సాధనం అనువాదం.

'ఆధునిక యుగంలో విజ్ఞానం ఎంతగానో పెరిగిపోయింది. ఈ విజ్ఞానం అందరికి అందుబాటులోకి రావడానికి దోహదకారి అనువాదం. రెండో ప్రపంచ యుద్ధానంతరం అనువాదప్రక్రియ అన్ని భాషల్లోకి విస్తరించింది. ఆధునిక యుగంలో అనువాద ఆవశ్యకత అధికమయింది.' (అక్కిరెడ్డి, ఎస్. & నిర్మలాదేవి,పి. & నళిని,జి.1989)

అనువాద రంగంలో జరిగే కృషి ఒక వైపు తులనాత్మక సాహిత్య వివేచన కలిగిస్తుంది. మరోవైపు భాషా వికాసానికి తోర్పడుతుంది.

1.5.4. శాస్త్రానువాదం ఆవశ్యకత

సాంకేతిక, వైజ్ఞానిక రంగాలకు సంబంధించిన అనువాదాన్ని శాస్త్రానువాదం అంటాం. భావ వినిమయ సాధనంగా ఉపయోగించే భాషలో కూడా వైజ్ఞానిక పదాలను చూడవచ్చు. ప్రాచీన కాలంలో గద్య పద్య సాహిత్యాలను వెలువరించిన తెలుగుభాష ఈరోజు వైజ్ఞానిక విషయాలను కూడా తెలియజేసే సామర్థ్యాన్ని కలిగి ఉండటానికి గల కారణం అనువాదమనే చెప్పాలి.

వైజ్ఞానికయుగంలో మానవుని జీవితం, విజ్ఞానం ఒకదానితో ఒకటి మిళితమైపోయాయి. మానవుని పురోగాభివృద్ధికి వైజ్ఞానిక విషయాలు సహాయ పడుతున్నాయి. ప్రజల అవసరాలను అనుసరించి కొత్తకొత్త విజ్ఞాన సాధనాలు వస్తున్నాయి. కాబట్టి మానవుని మనుగడ అనేది విజ్ఞానశాస్త్రాలతో ముడిపడి ఉంది. ఇలాంటి విజ్ఞానపు సాధనాలనేవి ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ ఏక కాలంలో సాధింపబడేవి కావు. ఏదో ఒక దేశంలో ఒక ప్రాంతంలోని వారికి కలిగే ఆలోచనల చేతనే సాధింపబడతాయి. వారికి కలిగిన ఆలోచనలు వారి భాషలో మాత్రమే ప్రచురించబడినప్పుడు అవి ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో ఉన్న వారికి తెలియాలంటే ఆయా భాషల్లోకి అనువదించాల్సి ఉంటుంది.

శాస్త్రగ్రంథాలను అనువదించుకోవడం ద్వారా ఆయా భాషల్లోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని గ్రహించి వైజ్ఞానికంగా అభివృద్ధి చెందటానికి అవకాశముంటుంది. దీని ద్వారా భాష అభివృద్ధి చెందుతుంది అని చెప్పవచ్చు.

1.6. యంత్రానువాదం(కంప్యూటర్) పరిచయం - వికాసం.

'యంత్రాలు 1791 లోనే ఆవిర్భవించాయి బారన్ కేంప్లన్ అనే శాస్త్రజ్ఞుడు Mechanism of Human Speech with adescription of a talking Machine అనే వ్యాసాన్ని ప్రచురించాడు. తరువాత ఎలక్ట్రిక్ టెలిగ్రాప్ (Electric Telegraph) రావడంతో సమాచారాన్ని ఎన్ కోడ్ (Encode) చేయడం మొదలైంది. ఆ తరువాత కోడ్ పుస్తకాలు(code -books) లభ్యం కావడం ప్రారంభమైంది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ (Electronic computer)నే కనుక్కోవడంతో యంత్రానువాదం మొదలైంది'. (రాజేశ్వరి, టి. 2000 ఃక్ష)

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత కంప్యూటర్ తో పాటు యంత్రానువాద ప్రక్రియ కూడా మన ముందుకు వచ్చింది.

"1950 మొదటి దశాబ్దంలో - అమెరికన్ సైన్య విభాగం మానవ సహాయం లేకుండా దృతగతిలో "స్వచాలిత" అనువాదం కావాలని యంత్రానువాదానికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

1960 నాటికి అది సంభవం కాదు అని తేలింది.

1966 లో అమెరికన్ నేషనల్ అకాడమీవారు తమ నివేదికలో యంత్రానువాదం వ్యావహారికం కాదని పొందుపరిచారు. యంత్రానువాద ప్రణాళిక అంతటితో ఆగిపోయింది. అయినా అమెరికాలో మూడుసార్లు మూడు ప్రయత్నాలు జరిగినవి.

1976 నాటికి అది రద్దయినది. ఇంగ్లీషులో యంత్రానువాదం

1980 వ సంవత్సరం లో ఒక స్థిరమైనరూపం పొందింది. కానీ అంతకు పూర్వం రెండుదశలు గా అభివృద్ధి చెందింది.

1. 1940 నుండి 1960వ సంవత్సరం వరకు,
2. 1960 నుండి 1970వ సంవత్సరం వరకు"

(Nirenburg 1987:1 & Whitelock&Kilby 1995:5-8)

తెలుగులో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో సాగుతున్నది. భారతదేశంలో దాదాపు దశాబ్దిన్నర కాలం నుంచి ఈ పరిశోధన జరుగుతున్నది.

1.6.1. యంత్రానువాదం - వికాసము

'యంత్రానువాదం ముఖ్యంగా అమెరికాలోనూ, యూరపు దేశాలలోనూ, సుదూరంగా ఉన్న పూర్వపు దేశాలలోనూ అభివృద్ధి చెందింది.

1. మాంట్రియల్ యూనివర్సిటిలో యంత్రానువాద ప్రణాళిక T.A.U.M.
2. 1988లో నే సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ కో- ఆపరేషన్ ఫర్ కంప్యూటరైజేషన్ అనుసంస్థ బహుభాషా యంత్రానువాదాన్ని ప్రారంభించింది.
3. 1954 జనవరి నెలలో న్యూయార్క్ నగరంలో మొదటి అనువాద కంప్యూటర్ ప్రదర్శించబడింది.

ఆ కంప్యూటర్ గణితానికి సంబంధించిన 60 వాక్యాలను రష్యన్ భాష నుండి ఇంగ్లీషులోనికి శబ్ద కోశ సహాయంతో అనువాదం చేసింది.

కంప్యూటర్ అనువాద ప్రణాళికలు 3 రకాలు.

1. యంత్రానువాదం (M.T) మెషిన్ ట్రాన్ స్లేషన్.
2. యంత్రాల ద్వారా సాధించబడిన అనువాదం (MAT) మెషిన్ ఎయిడెడ్ ట్రాన్ స్లేషన్.
3. శబ్దావళి డేటా కోశం టెర్మినాలజీ డేటా బ్యాంకు. M.T ప్రణాళికలో మానవ సహాయం లేకుండా అనువాదం జరుగుతుంది. శబ్దకోశాలు, భాషానియమాలు సరిచేయడానికి అది అవసరం.

భారతదేశంలో యంత్రానువాదాన్ని 1980లో బెంగుళూరులో భారతీయ విజ్ఞానసంస్థ ప్రారంభించింది. ఇంగ్లీషు హిందీ అనువాదంలో అది ప్రారంభమయింది.

1980 లోనే అంతరణ పద్ధతిలో బొంబాయిలో పెద్ద ప్రయత్నం ప్రారంభమైనది. కాన్పూర్ ఐ.ఐ.టి. అంతర్భాషా విధానాన్ని అనుసరించి సంస్కృతం ఆధారంగా హిందీ తెలుగుల అనువాదం జరిగింది'. (వికాస్, ఓమ్. 1996 : 10 -11)

1.6.2. యంత్రానువాద విధానాలు

యంత్రానువాదంలో పరిశోధన చేసినవారు వివిధ రకాలైన యంత్రానువాద పద్ధతులను పేర్కొన్నారు. Allen B. Tucker మూడు రకాల యంత్రానువాద పద్ధతులను తెలిపారు.

"They are the Georgetown system and its derivatives (as operational example of direct MT), the TAUM-METEO system (as an operational

example of transfer -based MT in a limited subject matter domain, but with no appreciable reliance on post-editing), and the metal system(as an ope0rational example of transfer -based MT using contemporary computing and linguistic technology, in a border subject matter domain" (Allen B, Tucker 1987: 29-31)

కవినారాయణమూర్తిగారు మరికొన్ని రకాల పద్ధతులను తెలియజేశారు. అవి ఃఃః

ఒక మాడ్యుల్. పదాంశ విశ్లేషిణి వాక్యాన్ని కనిష్ఠ భాషాంశాలుగా విడగొడుతుంది.

ఉదా ఃHe ate a banana.

a. పదాంశ విశ్లేషిణి వాక్యాన్ని విశ్లేషించి (పద) పరిణామ చిత్రాలను(paradigms) తయారుచేస్తుంది.

He - pronoun, +Human, +Animate, +Masculine, +Adult

ate - Verb + past tense

a - Number

banana - +noun, -Human, -Animate

ఈ విధంగా వాటి లక్షణాలను బట్టి పదపరిణామ చిత్రాలను తయారుచేస్తుంది.

b. పదపరిణామచిత్రాలను క్రమంలో పెడుతుంది.

c. స్వీయిచ్ఛికాలు(Defaultchoices) అవసరంలేని వాటిని తొలగిస్తుంది.

D. పద పరిణామ చిత్రాలను రూపొందించడంలో అవసరమయ్యే లేదా ఆ భాషకు సంబంధించిన సంధి నియమాలు ఇస్తుంది.

1.7.2. స్థానిక పద కూర్పరి(Local word Grouper)

భాషాంశాల విశ్లేషణలో స్థానిక పదకూర్పరి పదాంశ విశ్లేషిణికి సహకరిస్తుంది. స్థానిక పదకూర్పరిలో

a. కాల, భావ, బోధక నియమాలు (TAMS)

b. కారక సమాచారం (Case Parsing Data)

c. గుచ్ఛ నియమాలు (Grouping Rules)

మొదలుగొనివి అవసరమవుతాయి.

మనం విశ్లేషిస్తున్న సమాచారాన్ని ఒక భాష నుండి మరో భాషలోకి అనువదించాల్సి వచ్చినపుడు అనువదించగోరే భాష యొక్క కాల,భావ బోధక వివరాలు, కారక సమాచారం విశ్లేషించబడతాయి. వాక్యంలోని పదాలను గుచ్ఛంగా చేయడానికి అవసరమైన నియమాలను గుచ్ఛనియమాలలో ఇస్తారు.

Ex: - ate

ate banana

ate a banana

He ate a banana

ఈ వాక్యంలో ముఖ్యమైనది ate - తిన్నాడు అనే క్రియ, ఏమి తిన్నాడో తెలియాలి ate banana - అరటి పండు తిన్నాడు, ఎన్ని తిన్నాడు ate a banana - ఒక అరటి పండు తిన్నాడు, ఎవరు తిన్నారు He ate a banana - అతను అరటి పండు తిన్నాడు.

ఇలాంటి నియమాలను తీసుకుని ఒక్కొక్క దాన్ని ఒక గుచ్చంగా పై విధంగా తయారుచేస్తుంది.

1.7.3. సరిపోల్చు స్థలం (రేఖాసూచిక) (Mapping block)

అనువదించడంలో

a. ద్వి భాషా నిఘంటువు (Bi-lingual dictionary)

b. విభక్తుల నిఘంటువు (Vibhakti dictionary)

c.కాల-భావ,బోధకప్రత్యయాల నిఘంటువులు సహకరిస్తాయి.

(TAM dictionary)

1.7.4. స్థానిక పద విభాజకి (local word splitter)

ఆకర భాషనుండి లక్ష్యభాషలోకి సమాచారాన్ని అనువదించడంలో స్థానిక పదవిభాజకి సహకరిస్తుంది. లక్ష్యభాషకు సంబంధించిన కాల, భావ, బోధక వివరాలు ఇందులో ఇస్తారు.

1.7.5 పదాంశ స్థిరీకరణ (Morph synthesizer)

పదాంశ జ్ఞానానికి సంబంధించిన స్థాయిని దాటి వాక్యానికి రావడం. ఒక పదానికి సంబంధించిన ఖచ్చితమైన అర్థాన్ని తీసుకొని మిగిలిన వాటిని తొలగిస్తుంది.

He	-	అతడు
ate	-	తిన్నాడు
a	-	ఒక
banana	-	అరటిపండు

1.7.6. పద పరిణామ చిత్రాలు (Paradigms)

తెలుగు లోకి వాక్యాన్ని అనువదించి వాక్యంలో ఉన్న నామవాచకం, క్రియ, సర్వనామం మొదలైన భాషాభాగాలను, వ్యాకరణాంశాలను వివస్తుంది.

He	-	అతడు- Pronoun
ate	-	తిన్నాడు - Verb + Past tense

a - ఒక - Article

banana - అరటిపండు - Noun

1.7.7. స్వీయైచ్ఛికాలు (Default choices)

అవసరం లేనివాటిని తొలగిస్తుంది. ఒక భాషకు సహజం కాని మరొక భాషకు సహజమైన భాషా నియమాల ఆధారంగా అక్కర లేని వాటిని తొలగిస్తుంది.

ఉదాః-

a - ఒక అన్నది తెలుగు వాక్యంలో అవసరం లేదు. కాబట్టి తొలగించింది.

1.7.8. నూత్న శోధక నియమాలు (Heuristic rules)

లక్ష్యభాషలో ప్రత్యేకంగా ఉన్న నియమాలు గూర్చి ఇందులో వివరిస్తాం.

1.7.9. ఫలిత వాక్యాలు

పై విధంగా పరిధులను అధిగమిస్తూ ఫలిత వాక్యాలను (Syntactic Sugar) వెలువరింత (Out put) ఇస్తుంది.

1.8. యంత్రానువాదంలో ఎదురయ్యే సమస్యలు.

'భావ వ్యక్తీకరణకు ప్రముఖంగా శబ్దాలు అవసరం. శబ్దచయన ప్రక్రియ ప్రధానం. ప్రతి ఒక్క శబ్దానికీ వేరు వేరు అర్థాలుండడం సహజం.

'విషయ పరిజ్ఞానము, భాషా రెండూ అనువాద ప్రక్రియకు ఆధారాలు. అనువాదకుడు తనకు ఇచ్చిన విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలి. మూల రచయిత ఏ దృష్టితో రచన చేశాడో ఆ దృష్టిని అర్థం చేసుకోవాలి. దానిని అనువదించాలి. ఆ రచనను మూలపాఠాన్ని పాఠకుడు తేలికగా అర్థం చేసుకొనగలగాలి. మానవులు ఒకరినొకరు అర్థం చేసుకొనగలరు. కాని కంప్యూటర్ కు అది సాధ్యం కాదు. మానవ భాషను అర్థం చేసుకొనడానికి నాలుగు పెద్ద సమస్యలున్నాయి.

1.8.1. అనేకార్థక శబ్దాలు - అనేకార్థకత

1.8.2. పదాల ఇంపర్సనేషన్

1.8.3. అపూర్ణత్వం

1.8.4. వ్యాకరణలోపాలు

'1.8.1. అనేకార్థక శబ్దాలు - అనేకార్థకత (Polysemy)

ఒకే శబ్దానికి అనేక అర్థాలుండటం వలన అర్థనిర్ధారణకు ఇబ్బంది కలుగుతుంది.

ఉదాః-

a. The pitcher is angry

ఇక్కడ పిచ్చర్ శబ్దానికి రెండు అర్థాలున్నవి. బేస్ బాల్ ఆటగాడు, కుంభకారుడు ఏ అర్థం మనకు కావాలి ? ఇది ఒక సమస్య.

b. I hit the man with the hammer.

దీనిలో Man with the hammer ను ఒక చోట చేర్చడంతోనూ,The man మరియు hammer ను వేరు వేరు చోట్ల చేర్చడంతోనూ వేరు వేరు అర్థాలు ఏర్పడుతున్నవి.

"Mohan hit Satyam, Because he simpathised with Radha."

ఈ వాక్యంలో He అనేది మోహన్ కొరకు ఉపయోగించబడిందా సత్యమ్ కొరకు ఉపయోగించబడిందా స్పష్టంగా లేదు. ఇది ఒక సమస్య.

1.8.2. పదాల ఇంపర్సనేషన్

He has been waiting in Doctors clinic for long time.

The Crops died as it had not rained a long time.

ఈ వాక్యాలలో long time అనేది వేరు వేరు స్థితులలో ఉన్నది. మొదటిదానికి కొన్నిగంటలు, రెండోదానికి కొన్ని నెలలు అని అర్థం.

1.8.3. అపూర్ణత్వము (Incompleteness)

రచయిత పాఠకుడు అర్థం చేసుకొనగలడని భావించి కొంత వివరణ వదిలివేస్తాడు.

Keshav went out to a Restaurant yesterday

He ordered meals when he paid for it,

He noticed that he was running cut of money.

ఈ వాక్యంలో కేశవుడు భోజనం చేశాడా లేదా తెలియడం లేదు. భోజనమైన తరువాత డబ్బులు తక్కువ పడ్డవని పాఠకుడు అర్థం చేసుకుంటాడు.

‘1.8.4. వ్యాకరణ లోపాలు

అక్షర లోపాలు, శబ్దాతిక్రమణ, తప్పు వాక్యరచన, అపూర్ణవాక్యాలు, తప్పు విరామ చిహ్నాలు, ఉన్నప్పటికి పాఠకుడు విషయాన్ని కొంతవరకు అర్థం చేసుకుంటాడు. కంప్యూటర్ కూడా అంతే. యంత్రానువాదం ముఖ్యంగా అర్థ వ్యక్తీకరణను ఆశ్రయించి ఉంటుంది. ముఖ్య భాషలో గల అర్థాన్ని లక్ష్య భాషలో స్పష్టంగా వ్యక్తీకరించగలగడం దాని ముఖ్య లక్ష్యం. అర్థ మనేది భాషేతరమైన

బయటి ఆలోచనా విధానాలకూ, భాషా నిర్మాణానికీ సంబంధించిన మూలతత్త్వాల మీద ఆధారపడి ఉంటుంది. భాషేతర విషయాలు యంత్రాను వాదానికి సమస్యను తెచ్చిపెడుతూ వుంటాయి.

a. భాషకూ, దాని అర్థానికీ ఘనిష్ట సంబంధముండాలి.

దానిలో పద, శబ్దవర్గీకరణ వంటివాటికి ప్రాముఖ్యం ఉంటుంది.

b. శ్రోత భాషకు సంబంధించిన విశిష్ట వాక్యవిధానానికీ

లక్ష్యభాషకు సంబంధించిన వాక్య విధానానికీ సమన్వయ ముంటేనే గాని అనువాద ప్రక్రియ సాఫీగా సాగదు.(డా. చం ద్రబాను రావత్, --. 1996 : 18)

1.8.5. యంత్రానువాదం - కావాల్సిన శబ్దకోశవనరులు.

'యంత్రానువాదంలో ఉపయోగించే శబ్దకోశం ద్విభాషా శబ్ద కోశం కాదు. మామూలు శబ్దకోశాలు అందుకు ఉపయోగించవు. అందుకు "ఆటోమేటిక్ డిక్షనరీ" అవసరమని నిర్ణయం జరిగింది. ఆ కోశం అక్షరాలలో గాక అంకెలలో ఉంటుంది. అంకెల మీద కంప్యూటర్ ఎక్కువగా ఆధారపడుతుంది. శబ్దాలనూ, ప్రత్యయాలనూ, వేరు చేయవలెనని గూడా నిర్ణయించబడింది. మూల శబ్దాలకు ప్రత్యయాలు చేరిస్తే పని చాలా సులభమవుతుంది.

యంత్రానువాద ప్రక్రియలలో లోతుల పరిశీలన తరువాత అనువాదానికి సహకరించే విధులు

శబ్దాలు (Lexcicon)

వాక్యరచన నియమాలు (Syntax rules)

అర్థ గత నియమాలు (Semantic rules)

సంజ్ఞనాత్మక నియమాలు (Cogniturerules)

భారతీయ భాషల్లో సంస్కృతాన్ని ఆధారం చేసుకొని శబ్దనిర్మాణం జరగాలి.కారకాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. భారతీయ భాష లన్నింటిలో శబ్ద సామ్యత ఎక్కువగా ఉన్నది. క్రియలలో చాలామార్పులు, విభిన్నత్వం కనబడుతున్నది. ముఖ్యంగా భారతీయ భాషలన్నింటిలో వ్యాకరణ నియమాలలో గల సామ్యతను అన్వేషించాలి. విభక్తులలోని క్రియాపదాలలోని వైషమ్యాన్ని సామ్యాన్ని గుర్తించాలి'. (డా.చంద్రభానురావత్, -.1996 : 18)

భారతీయ భాషలను దగ్గరకు చేర్చి మూలసూత్రాలలో సామ్యాన్ని సాధిస్తే యంత్రానువాదరంగంలో భారతదేశం తప్పక విజయాన్ని సాధించగలుగుతుంది.

1.9. అధ్యయన ప్రయోజనం

ఈ పరిశోధన ప్రధాన ప్రయోజనం అనువాదం, యంత్రానువాదం రెండింటినీ సులభతరం చేయడం. శాస్త్ర గ్రంథాలను అనువదించగలగటం మరొక ప్రయోజనం.

కంప్యూటర్ ద్వారా జీవశాస్త్రానికి సంబంధించిన పారిభాషికపదాలను (తెలుగుఅకాడమీ వారి పారిభాషికపదకోశం వృక్షశాస్త్రం, తెలుగుఅకాడమీ వారి పారిభాషికపదకోశం జంతుశాస్త్రం అనే పదకోశంలోనివి) ఇంగ్లీషు నుండి తెలుగు లోనికి అనువదించగలగడం.

యంత్రానువాదం చేసేటప్పుడు కావాల్సిన సామగ్రి (టూల్స్) యంత్రానికి (కంప్యూటర్) అందించాలి. దీనిలో భాగంగానే ఈ పరిశోధనలో జీవశాస్త్రానికి సంబంధించిన పారిభాషికపదాలను ద్విభాషానిఘంటువుకు అందించే విధంగా అధ్యయనం చేయటం జరిగింది.

పరిశోధన కోసం తీసుకున్న అధ్యయన సామగ్రిలోని పారిభాషిక పదాలలో అన్నింటికి వాక్యప్రయోగ అనువాదాలు చేయబడ్డాయి. ఈ అనువాదాలలో వచ్చే వాక్యగత సమస్యలను (విషయాలను) గుర్తించడం, ఆయా ఇంగ్లీషు పదాలకు తెలుగుసమానార్థకాలు వస్తున్నాయా, లేదా? ఏయే సందర్భాలలో ఎటువంటి మార్పులు జరుగుతున్నాయి? అనే సమస్యలను (విషయాలను) గుర్తించి పరిష్కరించటం వల్ల యంత్రానువాదాన్ని సులభంగా చేయవచ్చును.

ఏదైనా ఒక ప్రత్యేక శాస్త్రపరంగా ఆ శాస్త్రంలోని పదాల వాక్యప్రయోగాలను అనువదించేటప్పుడు ఎదురయ్యే సమస్యలనూ, ఈ పదాలనే సాధారణ జీవనంలో ఉపయోగించేటప్పుడు ఆయా పదాల వాక్యప్రయోగ అనువాదాలలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, ఆయా సందర్భాలను చెప్పటం వల్ల కూడా శాస్త్రగ్రంథాలకు సంబంధించిన యంత్రానువాదం కొంత వరకు సులభతరం అవుతుంది.

2. పారిభాషికపదాల అనువాదం : సమీక్ష

ఈ పరిశోధన చేయటానికి తీసుకున్న అధ్యయన సామగ్రిని తెలుగు అకాడామీ వారి పారిభాషిక పదకోశం వృక్షశాస్త్రం, తెలుగు అకాడామీ వారి పారిభాషిక పదకోశం జంతుశాస్త్రం అనే పదకోశాల నుండి గ్రహించడం జరిగింది. ఈ పదకోశాలలోని పారిభాషిక పదాలపై ఈ అధ్యాయంలో స్థూలంగా చర్చించటం జరిగింది. ఇందులో ఉన్న మొత్తం సామగ్రి (Data) ని ఐదు విభాగాలుగా చేసుకుని వాటిపై అధ్యయనం చేశాను.

2.1. పదకోశం - సామాగ్రి

పదకోశం మొత్తం సామగ్రి (పదాలు+పదబంధాలు)	11,004
సాంకేతిక పదాలు కానివి(Non technical words) :	2,350 (2.1.1.)
ఆంగ్లపదాన్ని యధాతథంగా తీసుకున్నవి :	2,634 (2.1.2.)
నిష్పన్నరూపాలు (Derivational forms) :	1,503 (2.1.3.)
సాంకేతికపదాలు (technical words) :	4,010 (2.1.4.)
వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం రెండింటిలో సమానంగా వాడినపదాలు :	507 (2.1.5.)
	11,004

2.1.1. సాంకేతిక పదాలు కానివి (Non technical words) : 2,350

ఈ పదకోశంలో సాంకేతిక పదాలు కానివి 2,650 పదాలున్నాయి.

ఉదాః

Aberration - విపథనం

Accessory - అదనపు

Acquired - ఆర్జిత

Degree - స్థాయి

ఇటువంటి పదాలన్నింటిని ఒక పట్టికగా చేయడం జరిగింది.

2.1.2. ఆంగ్లపదాన్ని యధాతధంగా తీసుకున్నవిః 2,634

ఈ పదకోశాలలోని ఆంగ్లపదాలను తెలుగు లోకి అనువాదించేటప్పుడు కొన్నింటికి ఆంగ్లపదాలనే యధాతథంగా గ్రహించడం మనం గమనించవచ్చు.

ఉదా ఃAardvark = ఆర్డ్ వార్క్

Abbeville = అబివిల్లి

Abbevillian = అబివిల్లియన్

Accelerin = ఆక్సిలెరిన్

ఇటువంటి పదాలన్నింటిని ఒక పట్టికగా చేసి అనుబంధం-4, అనుబంధం-5 లలో ఇవ్వడం జరిగింది. అంగ్లపదాన్నే యధాతథంగా గ్రహించడానికి కింది కారణాలు ఉండవచ్చు. అవి,

a. ఆంగ్లపదానికి తెలుగులో సంతృప్తికరమైన సమానపదం లేకపోవడం.

ఉదాఃCoal gas = కోల్ గాస్

.

b. ఆంగ్లపదానికి తెలుగులో సమానపదం ఉన్నప్పటికీ, ఆంగ్లపదాలే ప్రచురంగా వాడుకలో ఉండటం.

ఉదాఃఆక్సిజన్ (ఆమ్లజని)

హైడ్రోజన్(ఉదజని)

నైట్రోజన్ (నత్రజని) మొదలైనవి.

పై ఉదాహరణలను గమనించినట్లయితే (అచ్చ) తెలుగు పదాలు ఉన్నప్పటికి, కొన్ని ప్రాంతాలలో తెలుగు పదాలే వాడుతున్నప్పటికి వాటిని మరుగునపడేసి ఆంగ్ల పదాలనే ఎక్కువగా వాడటం మనం గమనిస్తాం.

c. ఆంగ్లపదానికి తెలుగు సమానపదం పదంగా కాకుండా వివరణాత్మక పదబంధంగా ఉండటం.

ఉదాఃActinostele = నక్ష త్రాకార ప్రసరణ స్తంభం

Astrosclereid = నక్ష త్రాకార దృఢ కణం

Cryptogam = పుష్పించని మొక్క

Decompose = విచ్ఛిన్నం కావడం

Depolymerise = విపుంజీకరణం చెయ్యడం

పైన చెప్పినట్లు ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థక పదం సమాసంగానూ, చిన్న వాక్యంగానూ, వివరణాత్మకంగానూ ఉండటం వల్ల వ్యవహారంలో ఆంగ్ల పదాన్నే వాడటం మనం గమనిస్తాం.

d. ఆంగ్లపదాలే తెలుగువాడకంలో బాగా స్థిరపడి ఉండటం వాటికి తెలుగులో సమాన పదాలు లేకపోవటం

ఉదా ఃు

ప్రోటీన్

జెల్

గ్లూకోస్

క్యారెట్

క్యాబేజి

బీన్స్ (మొదలగునవి).

పైన పేర్కొనబడిన ఆంగ్ల పదాలు తెలుగులో కూడా ఆ ఆంగ్ల పదాలుగానే స్థిరీకరించబడ్డాయి. వీటికి సమానార్థక తెలుగు పదాలు లేవనే చెప్పవచ్చును.

ఈ కారణాల వల్ల యంత్రానువాదంలో కొన్ని ఆంగ్లపదాలను యధాతథంగా గ్రహించవలసివస్తుంది. అయితే ఆంగ్లపదాలను తెలుగులో యధాతథంగా వాడినపుడు బహువచనాల విషయంలోనూ, పదబందాల విషయంలోనూ, క్రియా పదాల విషయంలోనూ సమస్య కనిపిస్తుంది.

2.1.2.1. బహువచనాల విషయంలో ఃు

తెలుగు వాక్యాలలో ఆంగ్లపదాలకు బహువచన రూపాలు వాడవలసి వచ్చినపుడు తెలుగు బహువచన ప్రత్యయం 'లు' చేర్చివాడాలా, లేక ఆంగ్ల బహువచన రూపం ('S' చేరిన రూపం) వాడలా అనేది సమస్య.

'తెలుగులో ఏకవచన బోధక నామాలకు 'లు'అనే ప్రత్యయం చేర్చడం వల్ల బహువచన బోధకాలు అవుతాయి. కొన్ని భాషలలో ఏకవచనంతో పాటు ద్వివచన, త్రివచనాలు కూడా ఉంటాయి.

**ఉదా ఃఃః

పూర్వభాగం ఆంగ్లపదాన్నే ఉంచి ఉత్తరభాగం తెలుగు చేయటం కనిపిస్తుంది. అదే విధంగా పూర్వభాగాన్ని తెలుగు చేసి ఉత్తరభాగాన్ని ఆంగ్లం చేయడం కూడా కనిపిస్తుంది. కొన్ని సార్లు ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం ఉన్నప్పటికీ పూర్వభాగాన్ని, ఉత్తరభాగంగానూ, ఉత్తరభాగాన్ని, పూర్వభాగంగానూ మార్చి అనువదించడం మనం గమనిస్తాం. తెలుగు భాషానిర్మాణానికి విరుద్ధంగా కొన్ని పదబంధాలు రూపొందటం జరిగింది.

ఉదా ఃి

Antero ventral = ఉదర పూర్వాంతం

('పూర్వాంత ఉదరం 'అని అనడం సమంజసం)

అలాగే పదబంధం మొత్తాన్ని తెలుగు పదబంధంగా అనువదించినపుడు కూడా కొన్ని సందర్భాలలో ఈ నిబద్ధత కనిపిస్తుంది.

ఉదాఃి

Amphiastral spindle = యుగళ నక్ష త్ర కండె

అని పదబంధంలో ఇచ్చారు.

దీన్ని 'యుగళ నక్ష త్రపు కండె' అనడం తెలుగులో సహజంగా ఉంటుంది.

2.1.2.3. క్రియల విషయంలో ఃి

ఆంగ్ల క్రియా పదాలను తెలుగులో యధాతథంగా వాడేటప్పుడు ఆంగ్లపదానికి **చేయు** (సకర్మక క్రియ అయితే), **అగు(కా)** (అకర్మక క్రియ అయితే) అనే సహాయక క్రియలు చేర్చి వాడటం (తెలుగు నుడికారానికి) సహజంగా ఒదిగిపోయే లక్షణం. పదబంధాల అనువాదంలో ఈ లక్షణాన్ని ఉపయోగించుకోవడం కనిపిస్తుంది. (యంత్రానువాదంలో కూడా కంప్యూటర్ ప్రోగ్రామ్ లో ఒక సూత్రంగా చెప్పడం జరుగుతుంది.)

ఉదాఃి

Corrode = సంక్షాళితం **చెయ్యడం**

Depolymerise = విపుంజీకరణం **చెయ్యడం**

Dilute = విలీనం **చెయ్యడం**

Flue - curing = పొగపెట్టి పదును **చేయడం**

Decompose = విచ్ఛిన్నం **కావడం**

2.1.3. నిష్పన్న రూపాలు (Derivational forms) : 1,503

ఈ పదకోశంలో నిష్పన్నరూపాలు 1,503 ఉన్నాయి. వీటన్నింటిని ఒక పట్టికగా చేసి అధ్యయనం చేయడం జరిగింది. ఆంగ్ల పారిభాషిక పదాలలో నిష్పాదక ప్రత్యయం చేరి (Derivative suffix) ఏర్పడే పద్ధతి ఈ కింది విధంగా కనిపిస్తుంది.

1. - ent ; -ant : కం/కము; కారి;0

ఉదా :

Anticoagulant = ప్రతిస్కందకం

Component = అనుఘటకం

diluent = విలీనకారి

dominant = ప్రబల (ఏ ప్రత్యయం చేరలేదు)

dominant character = ప్రబల లక్షణం

Ambient = పరిసర (ఏ ప్రత్యయం చేరలేదు)

Ancient = ప్రాచీన (ఏ ప్రత్యయం చేరలేదు)

2. -ist / -st - : ది; వాది ;కము; వాడు

ఉదా :

alchemist = రసవాది

cytologist = కణశాస్త్రజ్ఞుడు

Autocatalyst = స్వయం ఉత్ప్రేరకం

Catalyst = ఉత్ప్రేరకం

3. -est : తమ (phrase గా ఉన్నప్పుడు)

lowest oxide = నిమ్నతమ ఆక్సైడ్

lowest position = నిమ్నతమ స్థితి

4. -ish : అని

brinish = ఉప్పని

5. -ity ; -ty : త

Adaptability = అనుకూలనశీలత

Aridity = శుష్కత

6. -ism : త; త్వము

automorphism = స్వయం సమరూపత

Dwarfism = వామనత్వము

7. -able ఃఈయ; శీల

Adaptable = అనుకూలనశీల

clevable = విదలనశీల

crystallisable = స్ఫటికీకరణీయ

8. -ible ఃశీల; కరణీయ

combustible = దహనశీల

reducible = క్షయ కరణీయ

9. -ibility ఃశీలత; త; ఈకరణత

Compressibility = సంపీడ్యత

Adaptability = అనుకూలనశీలత

Variability = వైవిధ్యశీలత

demulsibility = డిమల్సీకరణత

10. -eric ఃయుత; అక

amphoteric = ద్విస్వభావయుత

amphoteric oxide = ద్విస్వభావక ఆక్సైడ్

11. -ly ఃగా; ము; త

Additionally = అదనంగా

Entomophily = కీటక పరాగ సంపర్కము

Heterostyly = భిన్నకీలత

12. -cy ఃత; యుత

inaccuracy = అయదార్థత

tangency = స్పర్శరేఖాయుత

13. -ing ఃఈకరించటం; పెట్టడం; ఈకరణ; చేయటం

Bronzing = పసుపుపచ్చగా మారటం

Browsing = కొమ్మలను తినటం

Burrowing = తొలచడం

Blanching = ధవళీకరణం

Flue - curing = పొగపెట్టి పదునుచేయడం

Grazing = మేయటం

14. -ising ఃఈకారక; -ఈకరణం

chloridising = క్లోరైడీకరణం

carbonising = కర్బనీకారక

15. -tive ఃఅక; త

absorptive power = శోషక శక్తి

additive compounds = సంకలిత పదార్థాలు

16. -al ఃఅక; -సంబంధ; -య; -సంబంధమైన; -ఆధార

Agricultural = వ్యవసాయిక

Amphicribral = దారుకేంద్రక

Antheridial = పురుషబీజాశయ

Axial = అక్షీయ

Basicranial fontanelle = కపాలాధార అవకాశం

Biological = జీవసంబంధమైన

17. -ic ఃఅక; -య; -త

Acidophilic = ఆమ్లాకర్షక

Aerobic = వాయుసహిత

bimetallic = ద్విలోహాత్మక

18. -ion ఃము; -ఈకరణం; -త

Aerobic oxidation = వాయు ఆక్సీకరణం

Agglutination = గుచ్చకరణం

Biochemical mutation = జీవరసాయనిక ఉత్పరివర్తనము

Biotic isolation = జీవసంబంధ వివిక్తత

19. -er ఃకం; -ఈకరణి (సాధనం)

Accessory sucker = అనుబంధ చూషకం

Anterior sucker = పూర్వ చూషకం

Cardiac sphincter = జీర్ణాశయ సంవరణి

atomizer = కణీకరణి

20. -fier ఃకారి

ammonifier = అమోనియాకారి

21. -or ఃకం; -కారి; -ని; -కారకం

Abductor = అభివర్తని

Accelerator = త్వరకం

Activator = చైతన్యకారకం

22. -iser ఃకారి

depolariser = విధ్రువనకారి

23. -sis ఃము; -విశ్లేషణం

Analysis = విశ్లేషణం

Anaerobiosis = అవాయుజీవనము

Autolysis = ఆత్మ విశ్లేషణ

catalysis = ఉత్ప్రేరణము

24. -ium ఃయమ్ ; -um ఃము

Amphithecium = బాహ్యాస్తరము

Bivium = ద్వయము

Caecum = అంధనాళము

Calcaneum = కాల్కేనియమ్; బహిర్ గుల్ఫిక

25. -ise ఃఈకరించు

energeise = శక్తీకరించు

Depolymerise = విపుంజీకరణం చెయ్యడం

oxidise = ఆక్సీకరించు

26. -tion ఃఅనం

absorption = శోషణము

Accumylation = సంచయనము

Back mutation = పూర్వ ఉత్పరివర్తనము

Biochemical mutation = జీవరసాయనిక ఉత్పరివర్తనము

27. -ferous ఃయుత; -ఫెరస్

carboniferous = కర్బనయుత; కార్బొనీఫెరస్

28. -fy ఃఈకరించటం; కలపడం; -ఈకరించు

acidify = ఆమ్లీకరించడం

ammonify = అమోనియా కలపడం

clarify = విపులీకరించు

29. -fying ఃఈకరణి

acidifying agent = ఆమ్లీకరణి

emulsifying agent = ఇమల్సీకరణి

30. -ive ఃకం; -అక; -0

Carminative = వాతహరము

Comparative = తులనాత్మక

Connective = సంయోజకం

31. -scope ఃదర్శిని

oscilloscope = డోలనదర్శిని

32. -graph ఃలేఖిని

oscillograph = డోలనలేఖిని

33. -ate ఃకం; -చేయు; -0

Capitate = శీర్షాకారము

absorbate = శోష్యకము

deoxygenate = ఆక్సీహరణం చేయు

flocculate = ఊర్ణితం చేయు

34. -matic ఃచాలక; -ప్రవర్తక; -పూరక

automatic = స్వయంచాలక; స్వయం ప్రవర్తక

automatic filling device = స్వయంచాలక బ్యూరెట్

35. -meter ఃమాపకం

conductometer = వాహక మాపకం

tensimeter = తనతన్యతా మాపకం

36. -metric ఃమాపక; -మితీయ

gasmetric apparatus = వాయుమాపక సాధనం

thermometric = ఉష్ణోగ్రతామాపక

trigonometric = త్రికోణమితీయ

37. -metry ఃఃః

43. -ation; -isation ः -ఈకరణం; -చేయడం; -అనం; -కరణం

Acceleration = త్వరణం

Aerobic oxidation = వాత ఆక్సీకరణం

Agglutination = గుచ్చకరణం

calcification = సున్నం చేయడం

Elimination = బహిష్కరణ; తొలిగిపోవటం; తొలగించుకోవటం

carbonisation = కర్బనీకరణము

పైన పేర్కొన్న ఆంగ్ల పారిభాషికపదాలకు నిష్పాదక ప్రత్యయాలు చేరినప్పుడు తెలుగులో కొన్నింటికి ప్రత్యయాలు వస్తున్నాయి. మరి కొన్నింటికి తెలుగు రూపమే యధాతథంగా వస్తుంది. తెలుగులో ఎటువంటి ప్రత్యయం చేరడం లేదు. రెండు నిష్పాదక ప్రత్యయాలకు ఒకే ప్రత్యయం రావడం మనం చూడవచ్చు. ఇలాంటి విషయాలలో యంత్రానువాదం సందర్భంలో అనువదించటం కష్టం అవుతుంది. వీటిని అనువదించటానికి సూత్రీకరణ పద్ధతి ద్వారా కంప్యూటర్ కి 'ఈడిక్షనరీ' ఇవ్వడం వల్ల సులభమవుతుంది.

2.1.4. సాంకేతిక పదాలు (Technical terms) ः 4,010

ఈ రెండు (వృక్షశాస్త్రం; జంతుశాస్త్రం) విభాగాలకు సంబంధించిన పదకోశాలలో మొత్తం 4,635 సాంకేతిక పదాలున్నాయి. వీటికి సంబంధించి పదం-పదబంధం-వాక్యం అనే మూడు రకాలుగా విభజించుకుని పరిశోధన చేయడం జరిగింది. అధ్యయన సామగ్రిలో గ్రహించిన అన్ని ఆంగ్ల పదాలకు వాక్య ప్రయోగాలు తీసుకుని వాటిని తెలుగు లోకి అనువదించేటప్పుడు యంత్రానువాదసందర్భంలో ఎదురయ్యే సమస్యలు కల్గిన కొన్ని వాక్యప్రయోగాలను ఐదవ అధ్యాయంలో ప్రదర్శించడం జరిగింది.

ఆయా రంగాలలో ప్రత్యేకమైన అర్థంలో వాడే పదానికి సాధారణ జనవ్యవహారంలో వేరే అర్థం ఉంటుంది. లేదా అదే అర్థం (రెండు చోట్ల ఒకే అర్థం) కూడా ఉండవచ్చు.

ఉదా

Base { { క్షారం - జీవశాస్త్ర పరంగా

{ ఆధారం - సాధారణ జన వ్యవహారం

Base అనే పదానికి జీవ శాస్త్ర పరంగా ఒక అర్థం, సాధారణ జన వ్యవహారంలో వేరొక అర్థం ఉంది.

{ పత్రహరితం - జీవశాస్త్రంలో వృక్షశాస్త్ర పరంగా

Chlorophyll {

{ పత్రహరితం - సాధారణ జన వ్యవహారం

Chlorophyll అనే పదానికి జీవశాస్త్రం లో వృక్షశాస్త్ర పరంగా ఉన్న అర్థమే సాధారణ జన వ్యవహారంలో కూడా ఉంది.

2.1.5. వృక్ష, జంతు శాస్త్రాలు రెండిటిలోనూ సమానంగా వాడిన పారిభాషిక పదాలు.

ఈ పరిశోధన కొరకు జీవశాస్త్రానికి సంబంధించిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అనే రెండు విభాగాల పారిభాషిక పదకోశాలను గ్రహించడం జరిగింది. ఈ రెండు శాస్త్రాలలోని పారిభాషిక పదాలను పరిశీలించినట్లయితే రెండు శాస్త్రాలలోనూ 507 ఏకరూపక ఆంగ్ల పదాలు ఉన్నాయి. ఈ పదాలను వేరుచేసి 3 రకాలుగా విభజించటం జరిగింది. అవి

2.1.5.1. రెండు శాస్త్రాలలో సమానంగా వాడిన ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం వేర్వేరుగా ఉండటం.

2.1.5.2. ఆంగ్ల పదాన్ని తెలుగులో యధాతథంగా వాడినప్పుడు వర్ణక్రమం (spelling) లో మార్పులు ఉండటం.

2.1.5.3. వృక్ష, జంతు శాస్త్రాలలోని ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమానార్థకం కూడా ఏకరూపాన్నే కల్గిఉండటం.

2.1.5.1. రెండు శాస్త్రాలలో సమానంగా వాడిన ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం వేర్వేరుగా ఉండటం.

జీవశాస్త్రానికి సంబంధించిన వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అనే రెండు విభాగాలలోనూ ఏకరూపంగా ఉన్న ఆంగ్ల పదాలకు తెలుగు సమానార్థకం వేర్వేరుగా ఉన్న 294 పదాలను వేరుచేయటం జరిగింది. వీటిలో ఉదాహరణకు కొన్ని పదాలను కింద పేర్కొని మిగిలిన పారిభాషిక పదాలను ఒక పట్టిక చేసి అనుబంధం-1 లో

ఇవ్వడం జరిగింది.

ఉదాః

		సక్రియాకారం; ఉత్తేజకం(Botany)
1.	Activator	
		చైతన్యకారకం(Zoology)
		వాయుగత(Botany)
2.	Aerial	
		వైహాయన(Zoology)
		పుష్పరచన(Botany)
3.	Aestivation	
		గ్రీష్మకాల సుప్తావస్థ(Zoology)
		యుగం; వయస్సు(Botany)
4.	Age	
		యుగం(Zoology)
		గాలితిత్తి(Botany)
5.	Air-bladder	
		వాయుకోశం(Zoology)

పై ఉదాహరణలో Activator అనే ఆంగ్లపదాన్ని గమనించినట్లయితే వృక్ష, జంతు శాస్త్రాల పరంగా ఏక రూపాన్నే వాడారు. తెలుగు సమానార్థకాన్ని పరిశీలిస్తే వృక్షశాస్త్రంలో 'సక్రియాకారం; ఉత్తేజకం'అని జంతుశాస్త్రం లో 'చైతన్యకారకం' అని వాడారు. ఇలాంటి పదాలను యంత్రానువాదం (కంప్యూటర్) చేసేటప్పుడు సమస్యలు ఎదురవుతాయి. ఏ సందర్భంలో ఏ తెలుగు సమానార్థకాన్ని గ్రహించాలి అనేది సమస్య. ఈ విషయాలను సూత్రీకరించి (ప్రోగ్రామింగ్) యంత్రానికి తెలియజేయలి.

2.1.5.2. ఆంగ్ల పదాన్ని తెలుగులో యధాతథంగా వాడినప్పుడు వర్ణక్రమం (spelling) లో మార్పులు ఉండటం.

వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం రెండు విభాగాలలోనూ ఏకరూప ఆంగ్ల పదానికి తెలుగు అనువాదం యధాతథంగా గ్రహించినప్పుడు కూడా వేర్వేరు పదాలను వాడటం కనిపిస్తుంది. ఏకరూప ఆంగ్ల పదానికి ఒక విభాగంలో 'అ' ను వాడటం, మరొక విభాగంలో 'ఎ' ను వాడటం జరిగింది.

ఉదాః

		అమైటాసిస్(Botany)
1.	Amitosis	
		ఎమైటాసిస్(Zoology)
		అమిబాయడ్(Botany)
2.	Amoeboid	
		అమీబాయిడ్(Zoology)
		అమైలేస్(Botany)
3.	Amylase	
		ఎమైలేస్(Zoology)
		ఆంథోసయనిన్(Botany)
4.	Anthocyanin	
		ఏన్ థోసయానిస్(Zoology)
		అపోఎన్ జైమ్ (Botany)
5.	Apoenzyme	
		ఎపోఎన్ జైమ్(Zoology)

పై ఉదాహరణలను పరిశీలిస్తే ఒకే శాస్త్రానికి చెందిన రెండు విభాగాలలో (వృక్ష,జంతు శాస్త్రాలు) ఒక విభాగంలో ఒక రూపాన్ని మరొక విభాగంలో వేరొక

రూపాన్ని ఇచ్చారు. Amitosis అనే ఏకరూప ఆంగ్ల పదానికి వృక్షశాస్త్రంలో 'అమైటాసిస్' అని జంతుశాస్త్రం లో 'ఎమైటాసిస్' అని ఇచ్చారు. యంత్రానువాదంలో రెండు తెలుగు రూపాలలో 'అ'గాని 'ఎ'గాని ఏదో ఒక రూపాన్ని సూత్రీకరించి చెప్పవలసి ఉంటుంది. ఈ పదాలన్నింటిని ఒక పట్టికగాచేసి అనుబంధం-2 లో ఇవ్వడం జరిగింది.

2.1.5.3. వృక్ష, జంతు శాస్త్రాలలోని ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమానార్థకం కూడా ఏకరూపాన్నే కల్గిఉండటం.

రెండు విభాగాలలోనూ ఏకరూపంగా ఉన్న ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం ఏకరూపంగా ఉండే పారిభాషిక పదాలు 204. వీటిని ఒక పట్టికచేసి అనుబంధం-3 లో ఇవ్వడం జరిగింది.

ఉదాః

1.	Acid	ఆమ్లం(Botany)
		ఆమ్లం(Zoology)
2.	Acidic	ఆమ్ల(Botany)
		ఆమ్ల(Zoology)
3.	Acquired	ఆర్జిత(Botany)
		ఆర్జిత(zoology)
4.	Active	సక్రియ; క్రియాత్మక(Botany)
		సక్రియ; క్రియాత్మక(Zoology)

అనుకూలనం(Botany)

5. Adaptation

అనుకూలనం(Zoology)

పై విధంగా రెండు శాస్త్రాలలోనూ సమానంగా ఉపయోగించిన ఆంగ్ల ఏకరూపాలకు తెలుగులో 'ఏకరూపం, వేర్వేరు రూపాలు, స్పెల్లింగ్ లో వేరురూపాలు' సమానార్థకాలుగా ఉన్న పారికభాషిక పదాలను (507) ఒక పట్టికగా చేసి అనుబంధం-1,2,3లలో ఇవ్వటం జరిగింది. ఈవిధమైన పారిభాషిక పదాలను ఆంగ్లం నుండి తెలుగులోకి యంత్రానువాదం చేసేటప్పుడు సమస్యలు వస్తాయి. ఏ శాస్త్రంలో ఏ భావనను తెలుగులో గ్రహించాలి? అనేది సమస్య. దీనిని సూత్రీకరించి కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ద్వారా యంత్రానికి తెలియజేయడం వల్ల యంత్రానువాదం సులభమవుతుంది.

2.2. సమానార్థకం వర్ణనాత్మకమై సుధీర్ఘంగా ఉండటం

అధ్యయన సామగ్రిలో పారిభాషిక పదాల అనువాదాన్ని గమనించినట్లయితే చాలా వరకు తెలుగు సమానర్థక పదాలు వర్ణనాత్మకమై సుదీర్ఘంగా ఉంటాయి.

ఉదా :

1. Cold room = శీతలంగా ఉన్న గది

Cold room అనే ఆంగ్లరూపానికి 'శీతలంగా ఉన్న గది' అనే తెలుగురూపం ఇచ్చారు. (తెలుగు అకాడమీవారి పదకోశం) Cold అంటే 'చల్లని' అని అర్థం 'room' అంటే 'గది' అని అర్థం. ఇక్కడ 'Cold room' అన్నప్పుడు 'చల్లని గది' అని వాడటం సమంజసంగా వుంటుంది 'శీతలంగా ఉన్న గది' అనటం వర్ణనాత్మకంగా వాడినట్లు కనిపిస్తుంది.

2. Degressive = క్షీణ ప్రవృత్తి గల

Degressive అనే ఆంగ్ల రూపానికి 'క్షీణ ప్రవృత్తి గల' అనే తెలుగు రూపం ఇచ్చారు. (తెలుగు అకాడమీవారి పదకోశం) ఇక్కడ 'క్షీణించే లేదా క్షీణ' వంటి పదాలు వాడవచ్చు. కాని 'క్షీణ ప్రవృత్తి గల' అని అనటంలో వర్ణనాత్మకంగా ఇచ్చినట్లైంది.

3. Mixochimaera = కలగాపులగపు కత్తరి

Mixochimaera అంటే 'కలగాపులగపు కత్తరి' అని ఇచ్చారు. (తెలుగు అకాడమీవారి పదకోశం) Mixochimaera అన్న ఆంగ్ల పదానికి తెలుగు అనువాదం 'మిశ్రపు కత్తరి' అని వాడవచ్చు. Mixed అంటే 'మిశ్రమం' కాబట్టి మిశ్రపు కత్తరి అని

వాడటం సమంజసంగా వుంటుంది అని చెప్పవచ్చు.

**ఇటువంటివే మరికొన్ని ఉదాహరణలు ఃఃః

4. Electro forming = విద్యుత్ వస్తు నిర్మాణం

Electro forming అనే ఆంగ్లరూపానికి 'విద్యుత్ వస్తు నిర్మాణం' అని ఇచ్చారు. ఇది 'విద్యుత్ వస్తువుల యొక్క నిర్మాణం' అనే అపార్థానికి తావు కలుగుతుంది.

5. Marsh plant = బురద నీటి మొక్క

Marsh plant అనే ఆంగ్ల రూపానికి తెలుగులో 'బురద నీటి మొక్క' అని ఇచ్చారు. (Marsh = బురద)

Marsh plant = బురద మొక్క అని ఇవ్వవచ్చు. అదనంగా 'నీటి' అనేది అవసరం లేదు.

6. Santalum = మంచి గంధపు మొక్క

Santalum అనే ఆంగ్ల రూపానికి తెలుగులో 'మంచి గంధపు మొక్క' అని ఇచ్చారు. Santalum = గంధపు మొక్క అని ఇవ్వవచ్చు. 'మంచి' అనేది అదనంగా కనిపిస్తుంది.

7. Fruitlet = చిన్నఫలం

Fruitlet అనే ఆంగ్ల రూపానికి తెలుగులో 'చిన్నఫలం' అని ఇచ్చారు. ఒకవేళ Small Fruitlet అన్నప్పుడు 'చిన్న చిన్నఫలం' అనవలసి వస్తుంది. ఇంకా ' Bulbil = లఘు లశునం' లాంటి పదాలు ఈ పారిభాషిక పదకోశంలో ఉన్నాయి. యంత్రానువాదం ద్వారా అనువదించడానికి ఈ పదాల గూర్చి సూత్రీకరించి చెప్పవలసి ఉంటుంది.

8. Diving animals = నీటిలో మునిగి సంచరించే జంతువులు

Diving animals అనే ఆంగ్ల రూపానికి తెలుగులో 'నీటిలో మునిగి సంచరించే జంతువులు' అని ఇచ్చారు. అంటే నీటిలో సంచరించే జంతువులు అని అనవచ్చు. నీటిలో (మునిగి/తేలి) చరించే జంతువులు అని గ్రహించవచ్చు. 'జలచరం' అని కూడా అనవచ్చు.

'Diving animals = నీటిలో సంచరించే జంతువులు/ జలచరం'

2.4. ఒకే పదాన్ని నియతంగా వాడకపోవడం.

ఈ పారిభాషిక పదాలలో కొన్ని పదాలకు తెలుగుపదాలు ఇవ్వడంలో ఒకే రూపాన్ని వాడక పోవడం కనిపిస్తుంది. అంటే ఒక పదానికి ఒక సందర్భంలో ఒక తెలుగు పదాన్ని వాడి మరొక సందర్భంలో మరొక తెలుగుపదం వాడటం.

ఉదాః

1. Albumen cell = ఆల్బుమిన్ కణం

   Albumen gland = శ్వేతక గ్రంథి

Albumen cell అనే పదబంధానికి ఈ పదకోశంలో 'ఆల్బుమిన్ కణం' అని ఇచ్చారు. కాని మరొక చోట (ఈ పదకోశంలోనే) Albumen gland అంటే 'శ్వేతక గ్రంథి' అని ఇచ్చారు.

2. Green = పచ్చ

   Green alga = హరిత శైవలం

3. Elastic 'fluid' = స్థితిస్థాపక 'ప్రవాహి'

   'fluid' = ద్రవం

4. Habit = స్వభావం

   Habit form = ఆకృతి రూపం

5. Photosynthetic roots = స్వయంపోషక మూలాలు

   root = వేరు

ఈ విధంగా ఇచ్చారు. దీనిలో root కు 'మూలం'; 'వేరు' అనే రెండు రూపాలు వాడారు. అట్లా కాకుండా ఏదో ఒక రూపాన్ని వాడటం సమంజసంగా ఉంటుంది.

6. Chlorinate = క్లోరికరణ చేయటం

Chlorinate అనే ఆంగ్లరూపానికి తెలుగులో 'క్లోరికరణ చేయటం' అని ఇచ్చారు. ఈ విధంగా క్రియగా మార్చవలసి వచ్చినప్పుడు 'ఈకరించు' అని వాడవచ్చు.

కాబట్టి Chlorinate = క్లోరినీకరించు అనవచ్చు.

7. Organic = సేంద్రియ

Organic అనే ఆంగ్లరూపానికి తెలుగులో ఒక చోట 'జీవసంబంధ' అని మరొకచోట 'సేంద్రియ' అని రెండురకాలుగా ఇచ్చారు.

8. ఆంగ్లంలో రెండు వేర్వేరు పదాలకు తెలుగు సమానార్థకాలుగా ఒకే పదం ఉంటుంది.

ఉదాః

a. Central = కేంద్ర; ప్రధాన

Core = కేంద్ర; ప్రధాన

b. Diffuse = విసరిత

Diffused = విసరిత

c. Glaucous = హరిత; పచ్చ

Green = హరిత; పచ్చ

d. Lysigenous = లయజాత

Lysogenic = లయజాత

e. Nodal = కణుపు

Node = కణుపు (మొదలైన పదాలు)

2.5. సమీక్ష

1. ఈ పదకోశంలో పారిభాషిక పదాలలో ఆంగ్లరూపానికి తెలుగు రూపం విషయంలో వర్ణనాత్మకమై సుదీర్ఘంగా ఉండటం, అనుచితం అనదగినవీ, అదనం అనదగినవీ అయిన పదాలుండటం, నియతంగా ఒకే పదాన్ని వాడక పోవడం మొదలైనవి కనిపిస్తున్నాయి.

2. ఆంగ్ల రూపాలు ఇవ్వడంలో అస్పష్టత కనిపిస్తుంది. పదబంధాల విషయంలో పూర్వభాగం ఉత్తరభాగంగాను, ఉత్తరభాగం పూర్వభాగం గానూ ఇచ్చారు. వీటికి సంబంధించి ఈ పదకోశంలో కొన్ని పుటలను (Xerox copy) ఈ అధ్యాయంలో ఇవ్వడం జరిగింది.

3. పారిభాషికపదాల అనువాదంలో సమస్యలు
(యంత్రానువాదపరంగా)

ఈ పరిశోధనకు తీసుకున్న అధ్యయనసామగ్రి (DATA) జీవశాస్త్రానికి సంబంధించిన తెలుగు అకాడమీ వారి *పారిభాషికపదకోశం వృక్షశాస్త్రం;* తెలుగు అకాడమీ వారి *పారిభాషికపదకోశం జంతుశాస్త్రం* అనే పదకోశాల నుండి గ్రహించడం జరిగింది. ఈ రెండు విభాగాలకు సంబంధించిన పదకోశాలలో మొత్తం 11,004 పారిభాషిక పదాలు మరియు పదబంధాలు ఉన్నాయి. వీటిలో పదాలకు సంబంధించిన అధ్యయనం ఈ అధ్యాయంలో చర్చించడం జరిగింది. యంత్రానువాద సందర్భంలో ఈ పదాల అనువదించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను (విషయాలను) గుర్తించి ఆ పదాలను ఉదాహరణలతో పేర్కొన్నాను.

3.1. పదం - వివరణ

"వాక్యంలో ప్రయోగించదగిన కనిష్ఠ స్వతంత్ర రూపం పదం. నామాలు, క్రియలు, విశేషణాలు, క్రియావిశేషణాలు అయిఉండవచ్చు". (రామనరసింహం, పరిమి 2006 ఃఽ78-79)

పదం ఏర్పడటాన్ని గూరించి భద్రిరాజు కృష్ణమూర్తి గారు కింది విధంగా పేర్కొన్నారు. "భాషలో ఉన్న పదాలన్నిటినీ అర్థవంతమైన కనిష్ఠాంశాల కింద విభజించడానికి సాధ్యమైన ప్రతిముక్కను పదాంశం అందాం. ఇలాంటి పదాంశాలు ఒక నియతమైన క్రమంలో కలియటం వల్ల పదాలు ఏర్పడతాయి. (కృష్ణమూర్తి, భద్రిరాజు 2002 ఃఽ 52)

పదాల అనువాదంలో గుర్తించిన సమస్యలను (విషయాలను) 5 విభాగాలుగా చేసి, ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క సమస్యకు సంబంధించిన పదాలు ఉదాహరణలతో చర్చించడం జరిగింది.

3.2. పదాల సమస్యలు

3.2.1. ఆంగ్లంలోఒక అర్థానికి(భావనకు) తెలుగులోపలురూపాలు వాడటం.

3.2.2. ఆంగ్లంలోని పలు అర్థాలు (భావనలు) గల ఏకరూపానికి తెలుగులో పలురూపాలు వాడటం.

3.2.3. భాషాభాగం మారినప్పుడు తెలుగు రూపంలో జరిగే మార్పులు.

3.2.4. ఆంగ్ల ఏకరూపానికి తెలుగు సమాన రూపం పదబంధంగా వచ్చేవి.

3.2.5. ఆంగ్లంలో "-isation/ation' అనే ప్రత్యయాలు చేరిన నిష్పన్న రూపాలకు తెలుగులో '-ఈ కరణం' చేరిన రూపాలు.

3.2.1. ఆంగ్లంలో ఒక అర్థానికి (భావనకు) తెలుగులో పలు రూపాలు వాడటం

ఈ సందర్భంలో రామనరసింహం క్రింది విధంగా చెప్పారు. "ఒక సాంకేతికపదం ఒకే అర్థాన్ని (భావన్ని) తెలిపేదిగా ఉండవచ్చు లేదా పలు అర్థాలు (భావనలు) కలసి ఏర్పడినదిగా ఉండవచ్చు. అటువంటి సాంకేతికపదంలోని ఒకానొక అర్థం పలు సాంకేతికపదాలతో పునరుక్తం అయినప్పుడు ఆయా ఆంగ్ల సాంకేతిక పదాలలో ఆ అర్థాన్ని తెలిపేందుకు ఒకేరూపం వాడటం కనిపిస్తుంది. కాని తెలుగులో అటువంటి పునరుక్తమైన ఆంగ్లపదానికి వేరువేరు రూపాలు వాడటం కనిపిస్తుంది." (రామనరసింహం, పరిమి 2010: 4)

ఒక పదం ఒకే భావనను కలిగి ఉంటుంది. లేదా పలు భావనలను కలిగి ఉంటుంది. ఇక్కడ భావన అంటే 'అర్థం' అనే గ్రహించవలసి ఉంటుంది.

ఉదా :

Air = గాలి

Air bladder = గాలి తిత్తి

Air borne = గాలికి ఎగిరే

Air curing = వాయుసంసాధనం

ఇక్కడ 'Air' అనే భావనతో కూడిన పదాలు ఎన్ని ఉన్నప్పటికీ ఆంగ్లంలో ఆ భావనను తెలపడానికి ఒకే రూపం వాడటాన్ని చూస్తాం. కానీ తెలుగులోని కొన్ని పారిభాషిక పదాల అనువాదంలో ఆంగ్ల రూపంలోని ఒకే భావనకు పలు రూపాలు వాడటాన్ని మనం గమనిస్తాం.



పై విధంగా తెలుగు అనువాదంలో పలు రూపాలు వాడినప్పుడు అనువాదం చేసేవారికి, నేర్చుకునేవారికీ కష్టమే, యంత్రానువాదంలోనూ కష్టమే అవుతుంది. మానవ అనువాదంలో అనువాదకుడు కొంతవరకు చేయగలుగుతాడు. కాని

కంప్యూటర్ అలా అనువాదం చేయలేదు. యంత్ర పఠనీయ నిఘంటువులలో (Machine Readable Dictionary) తెలుగులోని పలు రూపాలను ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఏ సందర్భంలో ఏ రూపాన్ని గ్రహించవలసి ఉంటుంది అనే విషయాన్ని కూడా సూత్రరూపంలో చెప్పాలి. దీన్ని కంప్యూటర్ ప్రోగ్రామ్ ద్వారా యంత్రానికి సామగ్రిని అందించాలి. దీనివలన కంప్యూటర్ మెదడుచోటు (Memory space) ఎక్కువగా అవసరం అవుతుంది. దీని వల్ల అనువాదానికి ఎక్కువ సమయం పడుతుంది.

గ్రహించిన సామాగ్రిలోని ఆంగ్లంలో ఒక అర్థానికి తెలుగులో పలురూపాలు వాడిన అన్ని పదాలను ఈ దిగువన ప్రదర్శించడం జరిగింది. (జీవశాస్త్రానికి సంబంధించిన తెలుగు అకాడమీ వారి *పారిభాషికపదకోశం వృక్షశాస్త్రం;* తెలుగు అకాడమీ వారి *పారిభాషికపదకోశం జంతుశాస్త్రం* అనే పదకోశాలలో ఉన్న 11,004 పారిభాషిక పదాలలోనివి.)

ఒకే భావన గల ఆంగ్ల ఏకరూపానికి తెలుగులో పలురూపాలు వస్తున్నాయి. యంత్రానువాదంలో ఈ ఆంగ్లరూపానికి పలురూపాలు సూత్రాలతో ఇవ్వడం లేదా ఈ పలురూపాలకు బదులుగా ఒకే రూపం స్థిరీకరించాలి.

ఇటువంటి పదాలకు ఉదాహరణలు

1. Abomasum - ఎబొమేసమ్; చతుర్థ ఆమాశయం
2. Absolute - పరమ; శుద్ధ
3. Accommodation - సవరణశక్తి; సర్దుబాటు
4. Activity - చైతన్యం; క్రియాశీలత
5. Activator - సక్రియాకారం; ఉత్తేజకం
6. Active - సక్రియ; క్రియాత్మక
7. ***Aero*** **- వాయు**

   Aerobe - **వాయు**జీవి

   Aero-aquactic fungi - **వాయు** జలీయశిలీంధ్రం

   Aerophilous - **వాత**ప్రియ

   Aerophyte - **వాతో**ద్భిదం

   Aerophytobiont - **వాతో**ద్భిదజీవి

   Aeroplankton - **వాయు**ప్లవకం

Aerotactic - **వాతా**నుగమ

Aerotaxis - **వాత**నుగమనం

Aerotropic - **వాతా**నువర్తి

Aerotropism -**వాతా**నువర్తనం

8. Affinities - సంబంధ బాంధ్యవ్యాలు; బంధకబలాలు

9. Age - యుగం; వయస్సు

10. Alternately - ఏకాంతరంగా; వికల్పంగా

11. Ancestors - వంశకర్తలు; పూర్వీకులు; పూర్వజీవులు; సంఘపూర్వులు

12. ***Anti***biotics - సూక్ష్మజీవి**నాశకాలు**

Antibodies - **ప్రతి**రక్షకాలు

Antibody proteins - **ప్రతి**రక్షక ప్రోటీన్ లు

Antibrachial membrane - **ఆంటి** బ్రేకియల్ త్వచం

Antibrachium - **ముం**జేయి

Anticoagulant - **ప్రతి**స్కందకం

Antidiuretic hormone - **ఆన్ టి** డైయూరిటిక్ హార్మోన్

Anticodon - **ఏంటి**కోడాన్

Antigenic - **ప్రతి**రక్షకం

Antigens - **ఏం**జన్ లు; **ప్రతి**జనకాలు

Anti haemophilic factor - **ప్రతి**రక్త స్రావ్యతాకారకం

Anti haemorrhagic vitamin - **ఏంటి**హెమరేజిక్ విటమిన్

Antihuman serum - మానవ **ప్రతిరక్షక** సీరమ్

Antioxidants - **ప్రతి**ఆక్సీకరణులు

Antipatharia - **ఆంటి**పతేరియా

Antipellagra vitamin - **ఏంటి**పెల్లాగ్రా విటమిన్

Antirachitic vitamin - **ఏంటి**రాకిటిక్ విటమిన్

Anti-rh-***anti***bodies - **వ్యతిరేక** రెసస్ **ప్రతి**దేహాలు

Antithrombins - **ప్రతి**థ్రాంబిన్ లు

Antiscorbutic vitamin -**ఏంటి**స్కార్బ్యుటిక్ విటమిన్

Antithromboplastin - ***ప్రతి***థ్రాంబోప్లాస్టిన్

Antitoxins - జీవవిష***నివారకాలు***

Antitragus - ***ఆంటి***ట్రాగస్

Anti venom serum - ***ఏంటి*** వెనమ్ సీరమ్

Antixerophthalmic vitamin - ***ఏంటి***గ్జీరోఫ్థాల్మిక్ విటమిన్

ఈ పద సముదాయాన్ని పరిశీలిస్తే ఆంగ్ల Anti రూపానికి తెలుగులో పద్నాలుగు రూపాలు వాడుతున్నట్లు కనిపిస్తుంది.

Anti : ఏంటి, ప్రతి, వ్యతి, విరుద్ధ, విరోధి, అరికట్టే, అప, విరుగుడు, వ్యతికరణి, వ్యతికరణ, నిరోధకం, అ, వి, నాశకం మొదలైనవి. ఈ రూపాలన్నింటిని యంత్రానువాదం చేసేటప్పుడు కంప్యూటర్ నిఘంటువులో ఇవ్వవలసి ఉంటుంది. లేదా ఈ రూపాలన్నింటికి కలిపి ఒకే సమానార్థక రూపాన్ని స్థిరీకరించినట్లయితే కంప్యూటర్ అనువాదం సులభతరం చేయవచ్చును.

13. Apodal - అపాద; పాదరహిత
14. Applied - అనువర్తిత; అనుప్రయుక్త
15. Areca - వక్క; పోక
16. Arrangement - అమరిక; విన్యాసం
17. Asymmetrical - అసౌష్ఠవ; సౌష్ఠవరహిత
18. Autolysis - ఆత్మవిశ్లేషణం; స్వయంక్షీణత
19. Autozooid - ఆటోజూవాయిడ్; స్వయంజీవకం
20. Axon - ఆక్సాన్; తంత్రికాక్షం
21. Balance - త్రాసు; తుల; సమతౌల్యం; శేషం; మిగిలిన; సరితూచు
22. Barb - కంటకం; ముల్లు
23. Barbule - సూక్ష్మకంటకం; సూక్ష్మకంటక కీలితం
24. Barrier - అవరోధం

    Barrier reef - పగడపు దీవి
25. Basal - ఆధార; పీఠ; మౌలిక
26. Basic - మౌలిక; క్షారీయ
27. Base - క్షారం; ఆధారం

28. Basisphenoid - ఆధారగోళాభాసం; ఆధారస్ఫినకీయ
29. Biochemistry - జీవరసాయనికశాస్త్రం; జీవరసాయనశాస్త్రం
30. Bioluminescence - జీవసందీప్తి; జీవప్రకాశకత
31. Biramous - ద్విశాఖాయుత; ద్విశాఖ
32. Bladder - ఆశయం; సంచి; తిత్తి
33. Blastopore - బ్లాస్టోపోర్; సంయుక్త బీజరంధ్రం;ఆదిఆంత్రరంధ్రం
34. Bud - మొగ్గ; కోరకం; కిసలయం; శాకీయకోరకం; ప్రరోహం
35. Budding - ముకుళనం; కోరకీభవనం
36. Bundles - కట్లు; బంధనాలు
37. Canal - కుల్య; కాలవ
38. Canines - రదనికలు; కొరికేదంతాలు
39. Carpal - మణిబంధాస్థిక; మణిబంధం
40. Carpometacarpus - మణిబంధకరభిక; మణిబంధకరభాస్థి
41. Central - కేంద్ర; మధ్య
42. Chain - గొలుసు; శృంఖల
43. Chamber - కక్ష్య; గది
44. Chromoplasts - క్రోమోప్లాస్ట్ లు; వర్ణకణాలు
45. Cirri - ఉపాంగాలు; ఉపాహితాలు
46. Cirrus - సిర్రస్; ఉపాంగం
47. Clasper - క్లాస్పర్; సంపర్క కంటకం
48. Class - విభాగం; తరగతి
49. Claws - నఖాలు; గోళ్లు
50. Cleaning - శుద్ధీకరణం; శుద్ధిపరచటం
51. Cnidoglandular - నిడోగ్లాండ్యులార్; దంశగ్రంథి సంబంధ
52. Cnidosac - నిడోసాక్; దంశగోణి
53. Coarse - స్థూలమైన; ముతక
54. Cob - బొండు; పొత్తి
55. Coccydeal - కాక్సీజియల్; అనుత్రిక
56. Code - నియమావళి; సంకేతం

57. Coils - కుండలాలు; చుట్లు
58. Collar - కాలర్; కుండరవలయం
59. Collection - సంగ్రహణం; సంగ్రధనం
60. Columella - స్తంభిక; కాలుమెల్లా
61. Comb - కంకం; కూంబ్
62. Commensal - సహభోజి; సహభోక్త
63. Compact - సాంద్ర; అప్రసరిత
64. Complexes - సంకులంలు; సంశ్లిష్టంలు
65. Complements - కాంప్లిమెంట్స్; సంపూరకాలు
66. Components - సంఘటనం; అంశాలు; సంఘటనాంశం
67. Compound - సమ్మేళనం; సంయుక్తం
68. Concept - పరికల్పన; భావన
69. Condensation - కండెన్సేషన్; సాంద్రీకరణ
70. Cone - కోన్; శంకు
71. Constriction - కుంచనం; నొక్కు
72. Continous - అవిచ్చిన్న; అవిరళ
73. Continvously - అవ్యవహితంగా; అవిచ్చిన్నంగా; నిరవధికంగా
74. Control - నియంత్రణం; నియమనం
75. Convoluted - మెలికలు తిరిగిన; సంవలిత
76. Copper - కాపర్; తామ్రం
77. Coprodaeum - కాప్రోడియమ్; అవస్కరప్రధమం
78. Coprophagy - కాప్రోఫాగీ; మలకబళనం
79. Coral - ప్రవాళం; పగడం
80. Costa - కాస్టా; పర్శుక సంబంధ
81. Crest - పించం; శిఖ
82. Crop - అన్నకోశం; అన్నాశయం
83. Crus - ముంగాలు; చీలమండ
84. Ctenidium - టెనిడియమ్; కంకాభాగం
85. Cup - కప్పు; చషకం

86. Cyclonic - తుఫానుతో కూడిన; పరిభ్రమణ
87. Cyst - కోశం; తిత్తి
88. Cytoplasm - కణజీవద్రవ్యం; కణపదార్థం
89. Cytogenetics - సైటోజెనెటిక్స్; కణజన్యుశాస్త్రం
90. Deciduous - ముందురాలే; ఆకురాలే
91. Deliquescence - ద్రవీభవనం; పార్శ్వాక్ష ప్రముఖత
92. Depressor - డిప్రెసర్; విపీడకం
93. Dermis - చర్మం; అంతశ్చర్మం
94. Destaining - వివర్ణీకరణం; వర్ణవివక్షణం
95. Determinate - నిశ్చిత; నిర్ధారిత; భావ నిర్ణయ
96. Diiabetes - డయాబెటిస్; అతిమూత్రవ్యాధి
97. Diaphragm - ఉదరవితానం; విభాజక పటలం
98. Didactyla - డైడాక్టైలా; ద్విఅంగుళికత
99. Differentiation - రూప భిన్నత; విభేదన
100. Digits - అంగుళులు; వేళ్లు
101. Dimorphic - డైమార్ఫిక్; ద్విరూప
102. Diploblastic - ద్విస్తరిత; రెండు పొరలుగా ఉండేది
103. Distribution - పంపిణి; వ్యాప్తి; విస్తరణ; నిక్షిప్తి; విభాజనం; వితరణ
104. Dominance -బహిర్గతత్వం; ఆధిక్యం
105. Duct - వాహిక; నాళం
106. Ear - చెవి; కర్ణం; కంకి
107. Ecdysis - నిర్మోకత్వం; కుబుస విసర్జన
108. Elasticity - సాగేగుణం; స్థితి స్థాపకత్వం
109. Elimination - బహిష్కరణ; తొలగిపోవటం; తొలగించుకోవటం
110. Embryology - పిండోత్పత్తిశాస్త్రం; పిండోత్పత్తి విజ్ఞానం
111. Enamel - పింగాణి; దంతవల్కలం
112. Endothelium - అంతర స్తరం; ఎండోథీలియమ్
113. Environment - ఆవరణ; పరిసరాలు

114. Epiboly - ఎపిబోలి; బహిరావరణక్రియ
115. Epiblast - ఎపిబ్లాస్ట్; బహిస్త్వచం
116. Epicardium - అధిహార్థికం; హృదయాధిస్తరం
117. Epidermis - బాహ్యచర్మం; అధిచర్మం
118. Epiglottis - ఉపజిహ్విక; కొండనాలుక
119. Epiphysis - ఎపిఫైసిస్; అధిబాహువు
120. Epipleur - ఎపిప్లూర్; అధిపార్శ్వికం
121. Epistome - ఎపిస్టోమ్; పృష్ఠాధరం
122. Epithelial - ఎపిథీలిమల్; ఉపకళం
123. Epoch - శకం; ఉపయుగం
124. Erector - ఇరెక్టర్; హర్షక
125. Erythrocyte - ఎరిత్రోసైట్; ఎర్ర రక్తకణం
126. Estrus - ఎస్ట్రస్; ఎద; రుతుకాలం
127. Evagination - బహిర్గతత్వం; ప్రలంబనం; బహిర్వలనం
128. Exoskeleton - బాహ్యకవచం; బాహ్యఅస్థిపంజరం
129. Facet - ముఖం; సమముఖం; సంధానముఖతలం; అంచు
130. Fascicle - గుచ్ఛం; పుంజం
131. Feather - ఈక; పిచ్ఛం
132. Femur - ఫీమర్; తుంటి ఎముక; తొడఎముక
133. Ferment - ఫెర్ మెంట్; పులిసిన పదార్థం
134. Fertile - ఫలవంతం; సారవంతం
135. Fertility - ఫలసామర్థ్యం; సారవంతత
136. Fibre - తంతువు; నార; పోగు
137. Filament - పోగు; సూక్ష్మతంతువు; కేసరదండం
138. Fin - వాజం; రెక్క
139. Fine - సున్నితమైన; నాజూకు; కేసరదండం
140. Fish - మత్స్యం; చేప
141. Fixative - స్థిరీకరణ పదార్థం; స్థిరకరణి
142. Fold - మడత; వళి

143. Fragment - శకలం; రేణువు
144. Frequency - పౌనఃపున్యం; తరచుదనం
145. Frons - ముఖఫలకం; ఫ్రాన్స్
146. Forward - ముందరికి; పురోగతి; పురోగమనం
147. Fossil - శిలాజం; పురాజీవం
148. Fragment - శకలం; రేణువు
149. Free - అసంయుక్త; స్వేచ్ఛా
150. Frugivorous - ఫ్రూజివోరస్; ఫలంలను ఆహారంగా తీసుకునేది
151. Fulcrum - ఫల్క్రమ్; ఆధారం
152. Functional - క్రియాత్మక; ధర్మనిర్వహణ
153. Fungus - శిలీంధ్రం; ఫంగస్
154. Fusiform - తర్కరూపం; మూపురాకారం
155. Gamatogenesis - సంయోగబీజ జననం; బీజకణోత్పత్తి
156. Gemmules - గెమ్యూలు; అనువంశిక జీవకణాలు
157. Generation - తరం; సంతతి
158. Gnathostome - నేతోస్టోమ్; హనుముఖి
159. Gonocoel - గోనోసీల్; బీజహారిక
160. Gonophore - ఉత్పాదకాంగం; బీజకోశరంధ్రం
161. Gonotreme - గోనోట్రీమ్; జననేంద్రియ రంధ్రం
162. Gradient - ప్రవణత; నతిక్రమం
163. Growth - పెరుగుదల; అభివృద్ధి; వృద్ధి
164. Gullet - ఆహారవాహిక; గొంతు
165. Habitat - సహజస్థలం; ఉనికి
166. Habits - స్వభావాలు; అలవాట్లు
167. Harelip - హెర్ లిప్; తొర్రిపెదవి
168. Hatching - అండం పగలటం; పొదగటం
169. Head - తల; శిరో
170. Heart - హృదయం; గుండె; హార్ట్
171. Heat - వేడి; తాపం

172. Heterogametic - విషమ సంయోగబీజ; భిన్నసంయోగబీజ
173. Homogenous - సజాతీయ; ఏకరీతిగా
174. Homology - నిర్మాణసామ్యం; సమజాతత్వం
175. Hybridization - సాంకర్యం; సంకరణం
176. Hydrolysis - హైడ్రాలిసిస్; జలవిశ్లేషణ
177. Hydrostatic - ప్లవనస్థితి; జలవిశ్లేష
178. Hypoglossal - హైపోబ్రాంకియల్; అధోజలశ్వాస
179. Hypopharynx - అధోగ్రసని; నాలిక; జిహ్వా
180. Hypophysis - హైపోఫైసిస్; అధబాహువు
181. Hypostracum - హైపోస్ట్రేకమ్; దిగువపెంకు
182. Hypothalamus - హైపోథలామన్; అధోపర్యంకం
183. Hypothetically - ఊహారీత్యా; పరికల్పనాత్మకంగా
184. Ileum - చిన్నపేగు; శేషాంత్రికం
185. Impulse - ప్రచోదనం; ప్రేరణ
186. Incisors - కుంతకాలు; కత్తెర దంతాలు; కత్తెరపళ్ళు
187. Incompatible - పొసగనివి; అసంగతంలు
188. Infection - సంక్రమణం; సోకుడు
189. Inhibition - ఇన్ హిబిషన్; ఆటంకపరచడం
190. Integument - ఇన్ టెగ్యుమెంట్; శరీరకుడ్యం
191. Interference - జోక్యం; వ్యతికరణం
192. Intestine - ఆంత్రం; పేగు
193. Invagination - అంతర్గతత్వం; అంతర్వ ర్తనం
194. Involution - అంత్వలనం; అంతర్వలితం
195. Iris - తారక; కనుపాప
196. Ischium - ఇస్చియమ్; ఆసనాస్థి
197. Jaw - హనువు; దవడ
198. Keel - కీల్; ద్రోణి
199. Labium - అధరం; కింది పెదవి
200. Labrum - పైపెదవి; ఓష్ఠం

201. Lagena - కర్ణావర్తాగ్రం; కర్ణావర్తం
202. Lamina - దళం; లామినా
203. Languets -లాంగ్వేట్ లు; జిహ్వికలు
204. Lateral - పార్శ్వ; పక్క
205. Layer - స్తరం; పొర
206. Leucocyte - శ్వేతకణం; తెల్లకణం
207. Leukemia - లూకీమియా; రక్తకేన్సర్
208. Ligament - బంధకం; స్నాయువు
209. Limb - అంగం; అవయవం; బాహువు
210. Lipids - కొవ్వుపదార్థాలు; లైపిడ్ లు
211. Locust - లోకస్ట్; మిడత
212. Lunar - లూనార్; అర్థచంద్రాకార
213. Lung - ఊపిరితిత్తి; పుప్పుస
214. Magnification - అధికీకరణ; విస్తీర్ణం
215. Mammalia - మెమ్మేలియా; క్షీరదాలు
216. Map - పటం; మాప్
217. Marrow - మూలుగ; అస్థిమజ్జ
218. Mastication - చర్వణం; నమలటం
219. Mediterranean - మెడిటరేనియన్; మధ్యధరా
220. Meiosis - క్షయకరణ విభజన; క్షీణవిభజన
221. Membrane - త్వచం; పొర
222. Meridional - మెండియోనల్; రేఖాంశ
223. Mesenchyma - మెసెన్ కైమా; మధ్య భ్రూణ కణజాలం
224. Mesenteron - మధ్యాహారనాళం; మధ్యాంత్రం
225. Mesentery - ఆంత్రయోజకం; ఆంత్రవేష్టనం
226. Mesentoderm - మెసెంటోడర్మ్; మధ్యంతస్త్వచం
227. Mesorchium - ముష్కయోజని; పురుష బీజకోశయోజని
228. Metacoel - మెటాసీల్; పశ్చాత్కుహరం
229. Metacone - మెటాకోన్; అగ్రశంకు

230. Metamere - దేహఖండం; సమఖండం

231. Metamerism - దేహఖండావస్థ; దేహఖండీభవనం

232. Metapophysis - మెటాపోఫైసిస్; అగ్రవివర్థం

233. Metatarsals - ప్రపాదస్థిరలు; పాదాంగుళ్యాస్థులు

234. Migration - ప్రవాసం; నడిమి

235. Millepeds - సహస్రపాదులు; రోకలిబండలు

236. Molars - చర్వణకాలు; దవడదంతాలు

237. Mole - మోల్; అణు

238. Movement - కదలిక; చలనం

239. Mynoneme - మమోనీమ్; కండరతంతువు

240. Neck - మెడ; గ్రీవం; కంఠం

241. Negative - రుణాత్మక; నకార

242. Nephrocyte - వృక్కకణం; నెఫ్రోసైట్

243. Neurulation - నాడీనాళాభివృద్ధి; న్యూరులేషన్

244. Nocturnal - నిశాచరి; రాత్రి

245. Notochord - పృష్ఠవంశం; పృష్ఠదండం

246. Notum - నోటమ్; పృష్ఠకం

247. Nucleoplasm - కేంద్రక పదార్థం; కేంద్రక జీవద్రవ్యం

248. Ommatophores - నేత్రవృంతాలు; ఒమ్మెటోఫోర్ లు

249. Ootheca - గుడ్లపెట్టె; గుడ్లకోశం

250. Opposite - విరుద్ధ; వ్యతిరిక్త

251. Ophthalmic - నేత్ర; నేత్రీయ

252. Orbit - నేత్రకోటరం; కంటిగుంట

253. Orbital - ఆర్బిటల్; నేత్రకోటర

254. Orbitosphenoid - ఆర్బిటో స్ఫినాయిడ్; నేత్రకోటర స్ఫినకీయ;
నేత్ర కోటరగోళాభాస

255. Origin - పుట్టుక; ఉత్పత్తి

256. Ostracoderms - ఆస్ట్రెకోడర్మ్ లు; కవచం ఉన్న మత్స్యాలు

257. Ostracum - ఆస్ట్రేకమ్; పెంకుభాగం

258. Ostrich - ఆస్ట్రిచ్; ఉష్ట్రపక్షి; నిప్పుకోడి
259. Otocyst - కర్ణ జ్ఞాన కణం; శ్రవణ కోశం
260. Otoliths - ఆటోలిత్ లు; కర్ణ జ్ఞాన కణాలు
261. Ova - గుడ్లు; అండాలు; స్త్రీబీజాలు
262. Oviparous - అండోత్పాదక; అండజనకాలు
263. Oxidation - ఆమ్లజనీకరణం; ఆక్సీకరణం
264. Oxygen - ఆమ్లజని; ఆక్సిజన్
265. Palate - తాలువు; అంగిలి
266. Palatine - తాల్వస్థి; తాలవ్య
267. Papilla - సూక్ష్మాంకురం
268. Parachordal - పేరాకార్డల్; పార్శ్వరజ్జుఫలకం
269. Paracone - పేరాకోన్; పార్శ్వశంకు
270. Parthenogenesis - అనిషేకోత్పత్తి; అనిషేకజననం
271. Patagium - పెటాజియమ్; చర్మపంఖం
272. Patches - అంశాలు; ఆవరణికలు
273. Pathogenic - వ్యాధిజనక; వ్యాధికారకం
274. Peduncle - పిడింకుల్; వృంతం
275. Pelagic - పెలాజిక్; నీటిపైతేలియాడే
276. Pelvis - వృక్కద్రోణి; శ్రేణి
277. Perforated - చిద్రిత; చిద్రస్థితి
278. Peripharyngeal - పరిగ్రసని; పరిసప్తపథ; పరివృత్తగ్రసని
279. Pest - తెగులు; చీడపురుగు
280. Phalanx - ఫాలెంక్స్; అంగుళ్యాస్థి
281. Pharynx - గ్రసని; గొంతు
282. Planktons - ప్లవకాలు; ప్లవకజీవులు
283. Plantigrade - ప్లాంటిగ్రేడ్; పాదతలచారణ
284. Plasma - జీవద్రవ్యం; జీవపదార్థం
285. Plasmodesmata - ప్లాస్మోడెస్మాటా; జీవపదార్థసేతువులు
286. Podobranch - పోడోబ్రాంక్; పాదపుమొప్ప

287. Polusaccharide - పాలిసెకరైడ్; బహుళచక్కెర
288. Positive - సకార; ధనాత్మక
289. Premaxilla - పూర్వజంభిక; జంభికాపూర్వం
290. Preoral - ముఖపూర్వ; పూర్వస్య
291. Primary - ప్రాథమిక; ప్రాతిపదిక
292. Proctodaeum - పాయుపథ; అంత్యఆహారనాళం
293. Prootic - ప్రోఓటిక్; పూర్వకర్ణ; ప్రాక్కర్ణాస్థి
294. Protandrous - ప్రొటాండ్రస్; పుంభాగ ప్రథమోత్పత్తి
295. Protocone - ప్రోటోకోన్; ప్రాథమిక శంకు
296. Protonephridia - ఆదివృక్కాలు; ఆద్యవృక్కాలు; ప్రాథమిక వృక్కాలు
297. Pulp - మృదుపదార్థం; గుజ్జు
298. Pupil - తారక; కంటిపాప
299. Pygochord - పుచ్చరజ్జువు; పైగోకార్డ్
300. Quill - ఈక; పిచ్ఛం
301. Radial - రత్ని; మణిబందిక
302. Radius - రత్ని; బహిఃప్రకోష్ఠిక
303. Recent - రీసెంట్; ఆధునిక కాలం
304. Relationship - బాంధవ్యం; సంబంధం
305. Replication - ప్రతిపూరితత్వం; ప్రతికృతి
306. Reversal - ప్రత్యావర్తనం; ప్రతిలోమత్వం
307. Reverse - వెనక; విపర్యయం
308. Rheoreceptors - రియోరిసెప్టార్ లు; రయగ్రాహకాలు; వేగగ్రాహకాలు
309. Rhinoceroses - రైనోసెరస్ లు; ఖడ్గమృగాలు
310. Ridge - కటకం; గట్టు
311. Rigidity - గట్టిదనం; దృఢత
312. Rod - దండం; కడ్డీ; ఊచ
313. Sac - గోణి; సంచి; తిత్తి
314. Scale - శల్కలం; పొలుసు
315. Scleroblast - స్క్లెరోబ్లాస్ట్; దృఢకణం

316. Sedimentation - అవసాదనం; అవక్షేపం
317. Sensitivity - ఇంద్రియజ్ఞానం; సున్నితత్వం; సూక్ష్మగాహక
318. Series - శ్రేణి; క్రమం
319. Sheath - తొడుగు; ఆచ్ఛదం; వర్మము
320. Shield - వర్మము; డాలు
321. Sinus - కోటరం; సిరాసిరిత్తు; సరణి
322. Skull - పుర్రె; కపాలం
323. Slide - స్లైడ్; గాజుపలక
324. Slimy - పంకయుతమైన; జిగట
325. Solenocytes - సొలెనోసైట్ లు; జ్వాలాకణాలు
326. Somatopleur - సోమాటోప్లూర్; దైహిక మధ్యత్వచం
327. Sperm - శుక్రం; శుక్రకణం; పురుషబీజకణం
328. Spermatids - శుక్రోత్పాదకాలు; శుక్రమాతృకణజన్యాలు
329. Spider - సాలెపురుగు; సాలీడు
330. Spines - కంటకాలు; ముళ్లు
331. SPlenial - స్ప్లెనియల్; ప్లీహసంబంధ
332. Staining - వర్ణీకరణం; అభిరంజనం; రంజన
333. Stalk - వృంతం; కాడ
334. Statocyst - సంతులనకోశం; స్థానజ్ఞానకణం
335. Statolith - స్టాటోలిత్; సంతులన కణం
336. Sternum - ఉరఃఫలకం; ఉరోస్థి
337. Stimulus - ఉద్దీపన; ప్రరేపకం
338. Stomach - జీర్ణాశయం; ఉదరం
339. Stomatogastric - స్టోమేటోగాస్ట్రిక్; ముఖజఠర
340. Stomodaeum - ఆద్యముఖం; ఆద్యఆహారనాళం
341. Synapse - సినాప్స్; మధ్యంతరం
342. Synthorax - సిన్ థొరాక్స్; సంయుక్త ఉరం
343. Telolecithal - టీలోలెసిథల్; అగ్రపీతక
344. Telomere - టీలోమియర్; కొనప్రాంతం

345. Telotroch - టీలోట్రోక్; పరాంతవలయం; పరాంత పట్టిక
346. Telson - టెల్సన్ ; వాలఖండం
347. Template - ఆధారం; ఊత
348. Test - టెస్ట్; గుల్ల; కవచం
349. Testes - ముష్కాలు; పుంబీజకోశలు; పురుషబీజకోశాలు
350. Tetrad - చతుష్కదశ; చతుష్కం
351. Theca - తీకా; ప్రావరం
352. Thick - దట్టమైన; సాంద్రమైన; మందమైన; దళసరి అయిన
353. Thorax - ఉరం; రొమ్ము; వక్షం
354. Thymus - థైమస్ గ్రంథి; థైమస్; బాల
355. Tissue - కణజాలం; కణ సముదాయం
356. Tongue - జిహ్వా; నాలుక
357. Transcription - అనులేఖనం; ప్రతిలేఖనం
359. Trans - చిహ్నము; ఉపలక్షణము
360. Transformation - స్థానాంతరీయం; పరివర్తన
361. Transport - అభిగమనం; రవాణా
362. Trunk - మొండెం; కాండం; తొండం
363. Tube - గొట్టం; నాళం
364. Tuft - గుచ్ఛం; జూటం
365. Typical - ప్రామాణిక; నమూనా
366. Ulna - ఆరత్ని; ఆరత్ని ప్రకోష్ఠిక
367. Ultraviolet - ఆల్ట్రాపయొలెట్; అతినీలలోహిత
368. Unguis - అంగ్విస్; గిట్ట
369. Universal - సర్వసామాన్యం; విశ్వవ్యాప్తి; సార్వత్రిక
370. Urostyle - యూరోస్టైల్; పుచ్చ దండం; వాలదండం
371. Velum - ముసుగు పొర; పటీస్తరం; వెలమ్
372. Vertebra - కశేరుకాలు; వెన్నుపూసలు
373. Villi - మూషకాలు; అంకురికలు
374. Viscera - అంతరాంగాలు; ఆంతరాంగ సముదాయం

375. Wall - గోడ; కుడ్యం

376. Wart - మొటిమ; కంతి

377. Wavy - తరళిత; తరంగాకార

378. Wings - రెక్కలు; పక్షాలు

379. Yolk - సొన; పీతకం

పై విధంగా పదాల విషయంలో ఒకే అర్థం (భావన) కల ఆంగ్ల ఏకరూపానికి తెలుగులో పలురూపలు వాడటం కనిపిస్తుంది. ఈ పలు రూపాలతో యంత్రానువాదం చేయటం అంటే కంప్యూటర్ ప్రోగ్రామింగులో ఎక్కువ సూత్రాలు అవసరం అవుతాయి. కానుక యంత్రానువాద(కంప్యూట్రర్ అనువాద) దృష్ట్యా ఒకే భావన ఉన్న పారిభాషిక పదానికి ఆంగ్లంలో ఒకే భావన ఉన్నట్లే తెలుగులో కూడా ఒకేరూపాన్ని స్థిరీకరించినట్లైతే (పలురూపాలన్నింటికి బదులుగా ఒకేరూపం) యంత్రానువాదం సులభతరం అవుతుందని చెప్పవచ్చు.

**3.2.2. ఆంగ్లంలోని పలు అర్థాలు (భావనలు) గల ఏకరూపానికి తెలుగులో పలురూపాలు వాడటం ఃఃః

రూపం వస్తుందనే విషయాన్ని సూత్రీకరించి కంప్యూటర్ నిఘంటువులో చెప్పాలి.

2. Central = కేంద్ర; సెంట్రల్; కశేరు; మధ్యస్థ
3. Coarse = స్థూల; ముతక; ముడి
4. Balance = శేషం; మిగిలిన; త్రాసు

పై పదాలను గమనించినట్లయితే ఒకే అర్థం (భావన) కల ఆంగ్ల ఏకరూపానికి తెలుగులో పలురూపలు వాడటాన్ని గమనిస్తాం.. ఈ పలు రూపాలతో యంత్రానువాదం చేయడం అంటే కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లో ఎక్కువ సూత్రాలను సూత్రీకరించాల్సిన అవసరం ఉంటుంది. కానుక యంత్రానువాద (కంప్యూటర్) దృష్ట్యా ఒకే భావన ఉన్న పారిభాషిక పదానికి ఆంగ్లంలో ఒకే భావన ఉన్నట్లే తెలుగులో కూడా అన్నింటికి సరిపోయే ఒకే రూపాన్ని స్థిరీకరించినట్లైతే (పలురూపాలన్నింటికి బదులుగా ఒకేరూపం) యంత్రానువాదం (కంప్యూటర్ అనువాదం) చేయటం సులభం అవుతుంది.

3.2.3. భాషాభాగం మారినప్పుడు తెలుగురూపంలో జరిగే మార్పులు

కొన్ని పదాలలో నామం అయినప్పుడు - అం తో అంతం అయ్యే రూపం, విశేషణం అయినప్పుడు - అ తో అంతమయ్యే రూపం మనకు కనిపిస్తుంది. ఇలాంటి భాషాభాగంలో మార్పు వచ్చే రూపాలను కొన్నింటిని ఇక్కడ పేర్కొనటం జరిగింది.

1. Age (n) - యుగం; వయస్సు
   Age(v) - వయస్సు పెరగటం; కాలప్రభావిత
2. Balance(n) - శేషం; మిగిలిన; త్రాసు
   Balance(v) - సరితూచు
3. Bifurcate(v) - ద్విధాకరించు
   Bifurcate(adj) - ద్విధాకృత
4. Concetrate(n) - సాంద్రీకరించిన పదార్థం
   Concetrate(v) - సాంద్రీకరించడం
5. Diffuse(v) - విసరించటం
   DIffuse(adj) - విసరిత
6. Dilute (adj) - విలీన
   Dilute(v) - విలీనం చెయ్యటం

7. Residual(n) - అవశేషం

   Residual(adj) - అవశిష్ట

8. Seal(n) - ముద్ర; మూసివేయు

   Seal(v) - సీలువేయటం

9. Secondary(n) - ద్వితీయం; రెండోది

   Secondary(adj) - ద్వితీయ; గౌణ; ఉప

10. Sink(n) - వినియోగకేంద్రం

    Sink(v) - మునుగు

11. Solid(n) - ఘనపదార్థం

    Solid(adj) - ఘన; గట్టి

12. Split(n) - చీలిక

    Split(adj)- విభక్త

13. Spot(n) - చుక్క; బిందువు

    Spot(v) - గుర్తించు

14. Stain(n) - రంజనం, మరక, వర్ణకం

    Stain(v)- రంజించు

15. Steep(n) - నిట్రం

    Steep(adj)- నిట్రమైన

16. Still(n) - బట్టీ

    Still(adj)- నిశ్చల

17. Submarine(n) - జలాంతర్గామి

    Submarine(adj) - అంతఃసాగర

18. Substitutire(n) - ప్రత్యామ్నాయం

    Substitutire(v)- ప్రతిక్షేపించు

19. Survey(n) - సర్వేక్షణ

    Survey(v) - సర్వేక్షించు

20. Tanning(n) - చర్మశుద్ధిక్రియ

    Tanning(v)- చర్మాన్ని శుద్ధిచేయడం

21. Tear(n) - చీల్చు

Tear(adj)- బాష్పబిందువు

22. Terminal(n) - కొన

Terminal(adj) - అంతిమ; చివర

23. Total(n) - మొత్తం

Total(adj) - సంపూర్ణ

24. Trace(n) - ఆచూకీ; లేశం

Trace(v) - జాడతీయు

25. Varnish(n) - వార్నిష్

Varnish (v) - వార్నిష్ వేయు

ఆంగ్ల రూపం నామవాచకం నుండి విశేషణంగా గాని లేదా క్రియగా గాని మారుతున్నప్పుడు తెలుగులో వచ్చే మార్పులను గమనించవచ్చును.

ఇలాగే ఒక ఆంగ్ల పదాన్ని పదబందంగా వాడినప్పుడు తెలుగు అనువాదంలో భాషాభాగంలో మార్పు వస్తుంది.

ఉదా ఃు

1. Building (n) - కట్టడం

Building blocks(adj) - కట్టడపు రాళ్ళు

2. Bulb (n) - లశునం

Bulb like(adj) - లశునాకార

3. Chin(n) - చుబుకం

Chin warts(adj) - చుబుకపు మొటిమలు

(మొదలైనవి).

పై విధంగా ఒకే ఆంగ్ల పదం తెలుగు అనువాదంలో భాషా భాగంలో మార్పు చెందటాన్ని గమనించవచ్చు. ఒక ఆంగ్ల పదాన్ని తెలుగు నామవాచకంగానూ, క్రియగానూ, విశేషణంగా కూడా సందర్భాన్ని బట్టి మారుతూ వుంటుంది. వీటిని యంత్రానువాదంలో ఆంగ్లం నుండి తెలుగు లోకి అనువదించడం కష్టం. కనుక యంత్రానికి (కంప్యూటర్) అర్థమయ్యేలా సూత్రీకరించి అనువాదాన్ని సులభం చేసుకోవచ్చు.

3.2.4. ఆంగ్లలోని ఏకరూపానికి తెలుగు సమానరూపం పదబంధంగా వచ్చేవి.

కొన్ని సందర్భాలలో ఆంగ్లంలో ఏకపదంగా ఉన్న పదాన్ని తెలుగు లోకి అనువదించేటప్పుడు పదబంధంగా అనువదించటం మనం చూస్తాం. అలాంటి కొన్ని పదరూపాల్ని ఇక్కడ పేర్కొనటం జరిగింది.

1. Aberrations - అపసవ్య మార్పులు
2. Abomasum - చతుర్థ ఆమాశయం
3. Acellular - కణ రహిత
4. Aestivation - గ్రీష్మకాల సుప్తావస్థ
5. Barbicels - సూక్ష్మకంటక కీలితాలు
6. Bilateria - ద్విపార్శ్వ సౌష్ఠవ జీవులు
7. Chemoreceptors - రసాయన గ్రాహకాలు
8. Coelomoduct - శరీరకుహర వాహిక
9. Dermatitis - ఎలుకలకు వచ్చే చర్మవ్యాధి
10. DIbranchiates - ద్విజల శ్వాసాంగ జీవులు
11. Emulsion - తరళ పదార్థం
12. Endoskeleton - అంతర పాదాంగం
13. Extinct - విలుప్తంచెందిన
14. Fixative - స్థిరీకరణ పదార్థం
15. Frugivorous - ఫలంలను ఆహారంగా తీసుకునేది
16. Gametocyte - సంయోగ బీజమాతృక
17. Gizzard - ఆంతర జఠరం
18. Gonotome - ఉత్పాదక ఖండితం
19. Heterogametic - విషమ సంయోగబీజ
20. Histological - కణనిర్మాణ సంబంధి
21. Hydrocarbons - కర్బన సమ్మేళనాలు
22. Hyponeural - నిమ్న నాడీ సంబంమైన
23. Ileocaecal - శేషాంత్రికాంధ నాళీయ
24. Inactive - సామర్థ్యరహిత
25. Inbreeding - స్వరాశిష్ఠ ప్రజననం

26. Integrate - సమాకలనం చేయటం
27. Irradiate - ఉద్యోతితం చేయటం
28. Knob - బుడిప ఆకారం
29. Lamellated - పటలికలతో ఉండటం
30. Maturation - పరిణతిచెందటం
31. Mesenteron - మధ్యాహార నాళం
32. Myocardium - హృదయ కండర కుడ్యం
33. Nannocyte - వామన సిద్ధబీజం
34. Nectary - మకరంద గ్రంథి
35. Nucellus - అండాంతః కణజాలం
36. Nutlet - పెంకుగల చిరుఫలం
37. Obclavate - విపర్యయ ముద్గరాకారం
38. Obovate - విపరీత అండాకారం
39. Osmophilic - ద్రవాభిసరణ ప్రియ
40. Pathological - వ్యాధి సంబంధమైన
41. Protostele - ప్రథమ ప్రసరణ స్తంభం
42. Rachilla - చిన్న కంకి అక్షం
43. Reproductive - ప్రత్యుత్పత్తి సంబంధ
44. Santalum - మంచి గంధపు మొక్క
45. Shrinking - సంకోచం చెందడం
46. Subtend - కక్షాంతరీకరించడం
47. Synergise - సహోత్తేజనం చెయ్యడం
48. Tassel - పురుష పుష్ప విన్యాసం
49. Tetrarch - చతుః ప్రథమదారుకం
50. Tillering - దుబ్బుచేయడం
51. Twist - తిరుగుడు తీగ
52. Trapezium - విషమ చతుర్భుజం
53. Unitunicate - ఒకే పొర ఉన్న
54. Unreduced - క్షయకరణంచెందని

55. Venation - ఈనెల వ్యాపనం

56. Vernation - కిసలయ విన్యాసం

57. Waxy - మైనం వంటి

58. Zoophily - జీవపరాగసంపర్కం

ఒక ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం పదబంధంగా వస్తుంది. వివరణాత్మకంగా ఉంటుంది. వీటిని ఒకే పదంగా కుదించి చెప్పడానికి వీలున్న పదాలను ఏకపదంగా చేసి కంప్యూటర్ కి అందిచాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని యంత్రానికి (కంప్యూటర్)కు ప్రోగ్రామింగ్ ద్వారా సూత్రీకరించి చెప్పాల్సి ఉంది.

3.2.5. ఆంగ్లంలో "-isation/ation' అనే ప్రత్యయాలు చేరిన నిష్పన్న రూపాలకు తెలుగులో '-ఈ కరణం' చేరిన రూపాలు

1. Acidific***ation*** - ఆమ్లీ***కరణం***
2. Agglutin***ation*** - గుచ్చ***కరణం***
4. Ammonific***ation*** - అమ్మోనిఫి**కేషన్**
5. Assimil***ation*** - స్వాం***గీకరణం***
6. Carbon***ation*** - కర్బ***నీకరణ***
7. Calcific***ation*** - కాల్సిఫి**కేషన్**
8. Crystalliz***ation*** - స్ఫటి***కీకరణం***
9. Decolouris***ation*** - విరంజ***నీకరణం***
10. Denatur***ation*** - విస్వాభావ***కరణం***
11. Denitrific***ation*** - విన***త్రీకరణం***
12. Dehydr***ation*** - నిర్జ***లీకరణం***
13. Despiraliz***ation*** - విసర్పి***లీకరణం***
14. Detoxific***ation*** - నిర్విష***ీకరణం***
15. Delamin***ation*** - డిలామి**నేషన్**
16. Duplic***ation*** - ద్విగు***ణీకరణం***
17. Emascul***ation*** - విపుం***సీకరణం***
18. Emulsific***ation*** - ఎమల్సిఫి**కేషన్**
19. Exflagell***ation*** - ఎక్స్ ఫ్లాజె**లేషన్**
20. Fertiliz***ation*** - ఫలదీ***కరణం***

21. Fix***ation*** - స్థాయీకరణం
22. Gel***ation*** **-** జిలేషన్
23. Gastrul***ation*** - గాస్ట్రులేషన్
24. Gemm***ation*** **-** గెమేషన్
25. Germin***ation*** **-** అంకురణం
26. Hybridiz***ation*** **-** సంకరణ
27. Hydr***ation*** - జలీకరణం
28. Immigr***ation*** **-** ఇమిగ్రేషన్
29. Immuniz***ation*** **-** అసంక్రమకరణం
30. Individu***ation*** - ఏకీకరం
31. Lignific***ation*** **-** లిగ్నిఫికేషన్
32. Loci***ation*** - లోసియేషన్
33. Mineraliz***ation*** - ఖనిజీకరణం
34. Neurul***ation*** - న్యూరులేషన్
35. Nitrific***ation*** **-** నత్రీకరణం
36. Nobiliz***ation*** - నొబిలెజేషన్
37. Ornament***ation*** - అలంకరణ
38. Overspecializ***ation*** **-** అతిప్రత్యేకీకరణ
39. Oxid***ation*** **-** ఆక్సీకరణం
40. Phosphoryl***ation*** - ఫాస్ఫారిలేషన్
41. Pup***ation*** - ప్యుపేషన్
42. Reorient***ation*** - పునర్వ్యవస్థీకరణ
43. Resupin***ation*** **-** రిసుపినేషన్
44. Scarific***ation*** - స్కారిఫికేషన్
45. Segreg***ation*** - పృధక్కరణ
46. Sept***ation*** - పటీకరణం
47. Solariz***ation*** - సోలరైజేషన్
48. Specializ***ation*** **-** ప్రత్యేకీకరణం
49. SImul***ation*** - అనుకరణం

50. Tagmatiz***ation*** - టాగ్మ ట్రైజేషన్

51. Ultracentrifug*ation* - అతి కేంద్రా***పసరణం***

52. Vaccin***ation*** - వాక్సి***నేషన్***

పై పదాలను గమనిస్తే -ation; -isation అనే నిష్పాదక ప్రత్యాయాలు చేరిన ఆంగ్ల ఏక రూపానికి తెలుగులో -ఈకరణం కనిపిస్తుంది. ఇలాంటి పదాలను యంత్రానువాదంలో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ద్వారా చెప్పాల్సి వుంటుంది.

ఈవిధంగా తీసుకున్న అధ్యయన సామగ్రి నుండి పదాలకు సంబంధించిన చర్చ ఈ అధ్యాయంలో చేయటం జరిగింది. ఇలాగే పదబంధాలకు సంబంధించి చర్చ, వాక్యాలలో ఎదురయ్యే సమస్యలగూర్చిన చర్చ 4, 5 అధ్యయాలలో చర్చించడం జరిగింది.

4. పదబంధాలు అయిన పారిభాషిక రూపాల అనువాదంలో సమస్యలు (యంత్రానువాదపరంగా)

ఈ పరిశోధనకు సామగ్రిని (DATA) జీవశాస్త్రానికి సంబంధించిన తెలుగు అకాడమీ వారి పారిభాషికపదకోశం *వృక్షశాస్త్రం;* తెలుగు అకాడమీ వారి పారిభాషికపదకోశం *జంతుశాస్త్రం* అనే పదకోశాల నుండి తీసుకోవటం జరిగింది. ఈ పదకోశాలలో మొత్తం 11,004 పారిభాషిక పదాలు మరియు పదబంధాలు ఉన్నాయి. వీటినుండి పదాలకు సంబంధించిన అధ్యయనమంతా ఈ అధ్యాయంలో చర్చించటం జరిగింది. సమస్యలను (విషయాలను) గుర్తించి ఉదాహరణలతో పేర్కొన్నాను. పదబంధాల అనువాదంలో గుర్తించిన సమస్యలను (విషయాలను) 6 విభాగాలుగా చేసి ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క సమస్యకు సంబంధించిన పదబంధాలు ఉదాహరణలతో చర్చించబడ్డాయి.

4.1. పదబంధ సమస్యలు

4.1. ఆంగ్లంలో ఒక అర్థానికి(భావనకు) తెలుగులో పలురూపాలు వాడటం

4.2. ఆంగ్లంలోని పలు అర్థాలు (భావనలు) గల ఏకరూపానికి తెలుగులో పలురూపాలు వాడటం

4.3. భాషాభాగం మారినప్పుడు తెలుగురూపంలో జరిగే మార్పులు.

4.4. ఆంగ్ల పదబంధానికి తెలుగు సమానరూపం ఏకపదంగా వచ్చేవి.

4.5. ఆంగ్లంలో '-isation/ation' అనే ప్రత్యయాలు చేరిన నిష్పన్న రూపాలకు తెలుగులో '-ఈ కరణం' చేరిన రూపాలు.

4.6. ఆంగ్లరూపానికి తెలుగురూపం మిశ్రమభాషా రూపంగా (సగం ఆంగ్లం - సగం తెలుగు) వచ్చేవి .

4.1. ఆంగ్లంలో ఒక అర్థానికి (భావనకు) తెలుగులో పలు రూపాలు వాడటం

పదాలలో మాదిరిగానే పదబంధాలలో కూడా ఒక అర్థానికి (భావనకు) పలు రూపాలు వాడటం కనిపిస్తుంది. 3.1.లో వివరించినట్లుగా (రామనరసింహం,పరిమి. 2010 : 4)

ఉదా : ***Anaerobic*** bacteria = **అవాత** బాక్టీరియమ్ లు

Anaerobic cell respiration = **నిర్వాత** కణ శ్వాసక్రియ

Anaerobic metabolism - **వాయు** రహిత జీవక్రియ

Anaerobic = అవాత; నిర్వాత; వాయు

ఇక్కడ 'Anaerobic' అనే భావనతో కూడిన పదాలు ఎన్ని ఉన్నప్పటికీ ఆంగ్లంలో ఆ భావనను తెలపడానికి ఒకే రూపం వాడటం కనిపిస్తుంది. కానీ తెలుగులోని కొన్ని పారిభాషిక పదబంధాల అనువాదంలో ఆంగ్లం రూపంలోని ఒకే భావనకు పలు రూపాలు వాడటం కనిపిస్తుంది.



ఇట్లా పలు రూపాలు వాడినప్పుడు నేర్చుకునేవారికీ, కష్టమే, యంత్రానువాదంలోనూ కష్టమే. మానవ అనువాదంలో అనువాదకుడు కొంతవరకు చేయగలడు. కాని కంప్యూటర్ అలా చేయలేదు. యంత్ర పఠనీయ నిఘంటువులలో (Machine Readable Dictionary) తెలుగులోని పలు రూపాలను ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఏ సందర్భంలో ఏ రూపం వస్తుందనే విషయాన్ని కూడా సూత్రరూపంలో చెప్పాలి. దీన్ని కంప్యూటర్ ప్రోగ్రామ్ ద్వారా యంత్రానికి అందించాలి. దీనివలన కంప్యూటర్ మెదడుచోటు (Memory space) ఎక్కువగా అవసరం అవుతుంది. అనువాదానికి ఎక్కువ సమయం పడుతుంది.

అటువంటి జీవశాస్త్రానికి సంబంధించిన పదబంధాలను (సామగ్రిలో ఉన్న అన్నింటిని) ఈ దిగువన ప్రదర్శించడం జరిగింది. (ఈ పదబంధాలు తెలుగుఅకాడమీ వారి ***పారిభాషిక పదకోశం వృక్షశాస్త్రం; పారిభాషిక పదకోశం జంతుశాస్త్రం*** అనే పదకోశంలో ఉన్న 11,004 పారిభాషిక పదాలలోనివి.)

1. ***Accessory*** cleavage = ***అనుబంధ*** విదళనం

